ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone: 4343

సంపుటి 9 : సంచిక 84 | విజయవాడ, సెప్టెంబరు 24, 1968 మంగళవారం | 6 పేజీలు : 12 పైసలు

File Copy

121205

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా ఉ.పై.	పోస్టు ద్వారా ఉ.పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 331 విజయవాడ-2.

కాఫీని ప్రేమించేవారికి ఒక వరప్రసాదం

సిరిటోన్

ఇప్పుడు మనోహరమైన కాఫీతో కూడ లభిస్తున్నది!

ఏ ఉత్తమ ఆహార పానీయం చేయలేని ఉపకారం గురాలకు కాఫీకు సిరిటోన్ (రాగి) నంతర్భరిస్తుంది

సిరిటోన్ పుష్కలమైన కోకోతో కూడ లభిస్తున్నది.

రైతులనుంచి వసూలుచేసే లెవీ పెంచడానికి అవకాశాలు

ఆహార ధాన్యాలను వీలైనంతమేరకు సేకరించే దృష్టితో పరిశీలించాలని రాష్ట్రాలకు సూచన

ఖరీఫ్ పంటలకు కమిషన్ సూచించిన ధరలు న్యాయమైనవని కేంద్ర మంత్రి అభిప్రాయం

పంచదార విధానానికి ప్రత్యామ్నాయాన్ని జాగరూకతతో ఎన్నుకొనాలని ప్రతిపాదన

ముతక ధాన్యాల ప్రొక్యూర్‌మెంట్ ధరలను హెచ్చించాలని పెక్కుమంది ముఖ్యమంత్రుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23—

ఆహారధాన్యాలను వీలైనంత మేరకు సేకరించడానికి వీలుగా, ఉత్పత్తిదారు నుంచి వసూలుచేసే లెవీని పెంచడానికిగల అవకాశాల గురించి పునఃపరిశీలించాలని నేడు రాష్ట్రాలను కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ గట్టిగాకోరారు.

ముతక ధాన్యాల ప్రొక్యూర్‌మెంట్ ధరలను హెచ్చించాలని పెక్కుమంది ముఖ్యమంత్రులు కేంద్రాన్ని అభ్యర్థించారు.

రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆహార మంత్రులు సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఉత్పత్తిదారు నుంచి ధాన్యాన్ని సేకరించడం ధాతకరమైన విషయమైనప్పటికీ, ప్రొక్యూర్‌మెంటును స్థిరంగా, నిశ్చితంగా నిర్వహించడానికి అదొక్కటే శరణ్యమన్న వ్యవసాయ ధరల కమిషన్ అభిప్రాయంలో తాను ఏకీభవిస్తున్నట్టు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటించాడు.

అయితే, ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని అంతిమంగా రాష్ట్రాల నిర్ణయాలకే విడిచిపెట్టగలనని ఆయన తెలిపాడు.

ఆహారంలో స్వయం సమృద్ధి: కేంద్రమంత్రి హెచ్చరిక

దేశం 1970-71 నాటికి ఆహారంలో స్వయం సమృద్ధిని సాధించాలన్న లక్ష్యాన్ని చేరలేకపోతే అది "జాతికి సిగ్గు చేటైన" విషయం కాగలదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరించాడు.

ఈ లక్ష్య సాధనకు రాష్ట్రాలు విరంతరం సాగించవలసిన కృషి ద్విరిధమైనదని, అన్ని ఇరిగేషన్ వనర్లను పూర్తిగా సద్వినియోగంచేసి, ఏటా రెండు, మూడు, పంటలను పండించడంద్వారా ఉత్పత్తిని పెంచడం మొదలిదని. మార్కెట్‌లో అమ్మడానికి లభించగల మిగులును వీలైనంత ఎక్కువగా సేకరించడంరెండవదని ఆయన పేర్కొన్నాడు.

ఇండియాలో వ్యవసాయ విప్లవం వాస్తవమైనదని పేర్కొంటూ, ఈ సంవత్సరం కొన్ని ప్రాంతాలలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగాలేవి కారణంగా ఉత్పత్తిని పెంచడానికి సాధ్యమైన సకల మార్గాలను అవలంబించవలసిన పరిస్థితిని దేశం ఎదుర్కొనవలసి వచ్చిందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరం చేశాడు.

ఆహారధాన్యాల ధరలు

ఆహార ధాన్యాల ధరలను న్యాయమైన స్థాయిని స్థిరీకరించేయవలసిన అవసరాన్ని గురించి స్పష్టంచేస్తూ, అది జరగని పక్షంలో మొత్తం ఆర్థిక వ్యవస్థ మనుగడకు ముప్పు ఏర్పడగలదని ఆయన హెచ్చరించాడు.

ఖరీఫ్ ధాన్యాలకు వ్యవసాయ విచారణ సంఘం సిఫారసు చేసిన ప్రొక్యూర్‌మెంట్ ధరల గురించి ప్రస్తావిస్తూ, అవి విరుడి ధరల కంటె అంత తక్కువగా లేవని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నాడు.

ఈ ధరలలో కనిపిస్తున్న తగ్గుదలలు నామమాత్రమైనవని, రాష్ట్రాల మధ్య వ్యత్యాసాలను తగ్గించడానికి అవి తోడ్పడగలవని ఆయన వివరించాడు.

పంచదారపై పాక్షికమైన కంట్రోల్ అమలు జరుగుతున్న తీరును సమీక్షిస్తూ, దానికి ప్రత్యామ్నాయం కాగల ఏ విధానాన్ని అయినా జాగరూకతతో నిర్ణయించుకొనడం అవసరమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరించాడు.

పనస్పతి పరిశ్రమదారులు ఏకపక్షంగా ధరలను పెంచివేసి, ప్రభుత్వం దృఢబద్ధమైన ధరల కంట్రోల్ విధానాన్ని ప్రవేశపెట్టవలసిన పరిస్థితిని సృష్టించడాన్ని గురించి తెల్పుతూ, పరిశ్రమదారులు కాని వర్తకులు కాని కొరతనుంచి లాభాలను ఆర్జించడాన్ని అనుమతించబోమని కేంద్ర మంత్రి ఉద్ఘాటించాడు.

వనస్పతి పరిశ్రమదారుల వైఖరిలో మార్పు రాకపోతే, వనస్పతి వ్యాపారానికి, వంటివీకి లైసెన్సు పద్ధతిని ప్రవేశపెట్టడానికి తాము వెనుకాడబోమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరించాడు.

ముఖ్యమంత్రుల చర్చలు

ఖరీఫ్ ధాన్యాలకు ధరల విధానంపై వ్యవసాయ విచారణ సంఘం చేసిన సిఫారసులను నేడు పెక్కు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విమర్శించారు.

ముతకధాన్యాలప్రొక్యూర్‌మెంటుధరలను హెచ్చించాలని వారు కేంద్రాన్ని కోరారు. నేటి ఉదయం ఇక్కడ జరిగిన రాష్ట్రాల ముఖ్యమంత్రుల, ఆహార మంత్రుల సమావేశం వ్యవసాయధరల కమిషన్ నివేదికను చర్చించింది. ఈ సమావేశానికి కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అధ్యక్షత వహించారు.

లోపల్ విధానం విషయంలో మొత్తం మీద దాన్ని కొనసాగించాలన్న అభిప్రాయాన్ని సమావేశం వ్యక్తంచేసింది.

అందరు అనుకున్న విధంగా విస్తృతమైన గోధుమ పండించాలన్న విభజించాలని పంజాబ్ కోరకపోవడం ఒక విశేషం. ఈ గోధుమ పండించి పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్, హరియానా, ఢిల్లీలలో క్రిందటి మార్చిలో ఏర్పాటైనది.

అయితే, ఈ లోన్‌నుంచి ఢిల్లీని మినహాయించాలని హరియానా కోరింది.

పంజాబ్ గవర్నర్ సలహాదారు శ్రీ స్టరూనా మాట్లాడుతూ, ప్రొక్యూర్‌మెంట్ ధరను 10 శాతం మేరకు పెంచిన పక్షంలో రెండు లక్షల టన్నుల బియ్యాన్ని, 1.8 లక్షల టన్నుల ముతక ధాన్యాలను కేంద్రానికి పంజాబ్ సరఫరా చేయగలదని తెలిపాడు.

పంజాబ్‌కు సంబంధించినంత వరకు విరుడి ప్రొక్యూర్‌మెంట్ ధరలో మార్పు చేయరాదని వ్యవసాయ విచారణ సంఘం సిఫారసు చేసింది.

అదే విధంగా ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మద్రాసు, మైసూరులలో కూడా బియ్యం ప్రొక్యూర్‌మెంట్ ధరలలో మార్పులు చేయరాదని కమిషన్ సూచించింది.

మిగిలిన రాష్ట్రాల విషయంలో బియ్యం ప్రొక్యూర్‌మెంట్ ధరలలో స్వల్పమైన లగ్గింపులకు కమిషన్ సిఫారసు చేసింది.

ముతక ధాన్యాల విషయంలో అన్ని రాష్ట్రాలకు ఒకే విధమైన ధరలు పుండాలని కమిషన్ సూచించింది.

ప్రొక్యూర్‌మెంటు ధరలు తక్కువగా వుండడం పట్ల మహారాష్ట్రముఖ్యమంత్రివిమర్శ

ప్రొక్యూర్‌మెంటు ధరలను తక్కువగా నిర్ణయించడం వల్ల వ్యవసాయ ధరల కమీషన్‌ను మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ తీవ్రంగా విమర్శించారు. ఈ ధరలను నిర్ణయించే టప్పుడు నిపుణులు వ్యవసాయదారుల కష్టనిష్ఠాలను గమనించలేదని శ్రీ నాయక్ అన్నాడు.

ఉత్పత్తి పెరగాలంటే వ్యవసాయ వస్తువులకు సహేతుకమైన ధరలు స్థిరీకరించడం జరగాలని శ్రీ నాయక్ సూచించారు. లేని పక్షంలో ఇతోధికంగా పండించాలన్న ఉత్సాహం రైతులకు వుండదని ఆయన అన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాల ప్రొక్యూర్‌మెంట్ ధరలను హెచ్చించిన పక్షంలో మైసూరుకూడా హెచ్చించ గలదని అన్నారు.

లోన్ పద్ధతి విషయమై ప్రస్తావించి, మైసూరు, ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళలతో కలిపి ఒక దక్షిణ మండలం వుండాలన్న అభిప్రాయాన్ని శ్రీ పాటిల్ వెలిబుచ్చారు. ఈ రాష్ట్రాలలో ఖరీఫ్ పంట దెబ్బతిన్నదృష్ట్యా ఇట్టి చర్య అవసరమవుతుందని అభిప్రాయపడుతున్నట్టు ఆయన చెప్పారు.

శ్రీ వి. బి. రాజు వివరణ

ఆంధ్రప్రదేశ్ ఆహారమంత్రి శ్రీ వి.బి. రాజు మాట్లాడుతూ, తమ రాష్ట్రంలో ఈ ఏడాది బియ్యం ఉత్పత్తి 15 లక్షల టన్నులకంటె తక్కువగా వుండగలదని తెలిపారు.

ఈ ఏడాది వర్షాభావ పరిస్థితివల్ల, ఇంతవరకు మిగులు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తరుగు రాష్ట్రంగా మారినదని శ్రీ వి. బి. రాజు వివరించాడు.

ముతక ధాన్యాల సప్లయికి శ్రీ వి. బి. రాజు విజ్ఞప్తి

రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి ఏర్పడిన దృష్ట్యా, తమ రాష్ట్రావసరాలకు ముతక ధాన్యాలు సప్లయి చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి శ్రీ వి. బి. రాజు విజ్ఞప్తి చేశాడు.

వ్యవసాయ ధరల కమిషన్ నిర్ణయించిన ప్రొక్యూర్‌మెంట్ ధరలను శ్రీ వి. బి. రాజు సమర్థించాడు.

ఒరిస్సా ఆహార మంత్రి మాట్లాడుతూ, తమ రాష్ట్రంలో బియ్యం ప్రొక్యూర్‌మెంట్ ధర పీహెచ్, పశ్చిమ బెంగాల్‌ల ధరలతో సమంగా వుండాలని కోరాడు.

బీహార్ పశ్చిమ బెంగాల్‌లలో ప్రొక్యూర్‌మెంట్ ధర క్వింటాల్‌కు రు. 89 లు మేరకు వుండాలని సిఫారసు చేయగా. ఒరిస్సాలో క్వింటాల్ రు. 80 లు మాత్రమే వుండాలని వ్యవసాయ ధరల కమిషన్ సిఫారసు చేసింది.

రాజస్థాన్ ముఖ్యమంత్రి వివరణ

తమ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, తమ రాష్ట్రం విషయంలో ముతక ధాన్యాల రవాణాపై ఆంక్షలను తిరిగి విధించాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా కోరారు.

ఈ సంవత్సరం మార్చినెలలో పంజాబ్, హరియానా, రాజస్థాన్‌లలో మొక్కజొన్న, జొన్నల రవాణాపై ఆంక్షలను తొలగించడం జరిగింది.

ఈ ఏడాది పంటల పరిస్థితి అధ్వాన్నంగా వున్న దృష్ట్యా, రైతులనుంచి ధాన్యం లెవీకి రాజస్థాన్ ప్రభుత్వం ఉద్యమించదని అయినా రాష్ట్రంలో ఫుడ్ కార్పొరేషన్ పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తే అందులు తమ అభ్యంతరం వుండబోదని శ్రీ సుఖాడియా స్పష్టం చేశాడు.

తమ రాష్ట్రానికి ఎక్కు గ్రాసం సమకూర్చే తోడ్పడ వలసిందిగా ఇతర రాష్ట్రాలకు ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా విజ్ఞప్తి చేశారు రాజస్థాన్‌కు గోధుమ గడ్డిని పంపడానికి పంజాబ్, హరియానా, మహారాష్ట్రలు వెంటనే అంగీకరించాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ 20వ వార్షికోత్సవాలకు ఢిల్లీలో రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ ప్రారంభోత్సవం చేశారు ఆయనకు కుడిప్రక్క కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాను చూడవచ్చు

ఆంధ్రలో ధాన్యం సేకరణ ధరలు

ఎట్టి మార్పు వుండబోదట: వ్యవసాయ వస్తువుల ధరల కమిషన్ సిఫారసు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 —

ఖరీఫ్ ధాన్యాల ధరల విధానంపై వ్యవసాయ సరకుల ధరల నిర్ణయ సంఘం సమర్పించిన నివేదికలో ధాన్యం సేకరణ ధరల విషయంలో రాష్ట్రాల మధ్యవున్న తేడాలను తగ్గించడానికి ప్రయత్నంచేసింది.

ఆ నివేదిక ప్రస్తుతం జరుగుతున్న ముఖ్యమంత్రుల సమావేశం ముందు వున్నది.

ధాన్యం సేకరణ ధర క్వింటాల్ 55 రూపాయల నుంచి 53 రూపాయలవరకు ఉండాలని ఆ సంఘం సూచించింది.

దీనివిబట్టి ఆంధ్ర, హర్యానా, మద్రాసు మైసూరు, ఒరిస్సా, పంజాబ్ రాష్ట్రాలకు సంబంధించినంతవరకు గత సంవత్సరం నిర్ణయించిన ధరలలో మార్పు ఉండదు. మిగిలిన రాష్ట్రాలలో ధాన్యసేకరణ ధరలను నాలుగునుంచి అరు శాతం వరకు తగ్గించాలని ఆ సంఘం సూచించింది.

లోకంతీరు

"మందకొడిగా పనిచేసే వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందట."

"ఇంతకుముందే ఎందుకు తీసుకోలేదో ?"

ప్రధాని ఇందిర న్యూయార్క్‌నుంచి బ్రెజిల్ పయనం

న్యూయార్క్, సెప్టెంబర్ 23— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి బ్రెజిల్‌లో పర్యటించే నిమిత్తం నిన్న రాత్రి కెన్నెడి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బ్రెజిల్ బయలుదేరారు.

చార్టర్ ఎయిర్ ఇండియా బోయింగ్ 707 విమానంలో శ్రీమతి గాంధి బయలు దేరారు. ఉరుగ్వే, అర్జెంటీనా, చిలీ, పెరూ, కొలంబియా, వెనిజులా, ట్రినిడాడ్, హవానాలో, గయానాలలో కూడా ప్రధాని ఇందిర పర్యటిస్తారు.

ప్రధాని శ్రీమతి గాంధికి విమానాశ్రయంలో పలువురు భారతీయులు వీడ్కోలు చెప్పారు.

వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ నవాబ్ అలీయావర్ జంగ్, సమితిలోని భారత రాయబారి శ్రీ జి. పార్థసారథి, మరి పెక్కుదేశాల రాయబారులుకూడా ప్రధాని గాంధికి వీడ్కోలు చెప్పారు.

కోనసీమ - కృష్ణాపట్నం తీరప్రాంతం సర్వే

మత్స్యసంపద పరిశీలనకై జరుపనున్నట్టు మంత్రి వెనిగళ్ల సత్యనారాయణరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 23—

కోనసీమ నుంచి కృష్ణాపట్టణం వరకుగల 120 మైళ్ళ పొడవుగల తీరప్రాంతాన్ని పెద్ద ఎత్తులో చేపలు దొరికే అవకాశాలేమైనా వున్నాయేమో తెలుసుకునేందుకు సర్వే జరపవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినట్టు రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ నే డిక్కడ తెలియజేశారు.

సముద్రంలో భారీగా చేపలపట్టే కార్యక్రమాలకు అనువైన ప్రదేశాలు ఏవో ఈ సర్వేవలన తెలుస్తాయని, శ్రీకాకుళం నుంచి కోనసీమవరకు గల తీరప్రాంతాలలో లోగడనే సర్వే జరిగిందని ఆయన అన్నారు.

కోనసీమ, కృష్ణాపట్నం సర్వేతో ఆరు వందల మైళ్ళు పొడవుగల రాష్ట్ర తీరప్రాంత సర్వే పూర్తి అవుతుందని మంత్రి పేర్కొన్నారు.

మత్స్య వాణిజ్యంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నార్వే, డెన్మార్క్, జపాన్‌ల స్థాయికి మన రాష్ట్రం కూడా చేరగల భాగ్యవిధులు వున్నాయని శ్రీ సత్యనారాయణరావు వివరించారు.

కాకినాడలోని పడవల నిర్మాణ కేంద్రం యంత్రయుక్తమైన పడవలను నార్వే, డెన్మార్క్, నిలోన్‌లకు ఎగుమతి చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

కోనసీమ, కృష్ణాపట్టణం సర్వేను ఐక్య రాజ్య సమితి విద్యా వైజ్ఞానిక సంఘం సహాయంతో భారత ప్రభుత్వం చేపడుతుందని ఆయన అన్నారు.

దివిసీమ మత్స్య పరిశ్రమ ప్రణాళికకు అగ్రికల్చరల్ రిహైనాన్స్ కార్పొరేషన్ నుంచి అప్పుకోసం ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని మత్స్య శాఖ మంత్రి చెల్లడించారు.

గుంటూరు జిల్లాలోని చేపల్లి కూడా ఉత్పత్తి కేంద్రమైనందునవలన ప్రణాళికలో చేర్చబడింది. అయితే కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ వ్యాపార కేంద్రమని శ్రీ సత్యనారాయణరావు వివరించారు.

కొత్తపట్నం, నిజాంపట్నం లేక గుంటూరుజిల్లాలోని కొత్తపల్లిలో చిన్న తరహా రైట్ హౌస్‌లను నిర్మించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. వీటివిపట్నం చేపలుపట్టే ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

కరవు సహాయక చర్యల క్రింద మంజూరు చేయబడిన నిధులను రాష్ట్రంలోని అన్ని మత్స్య పరిశ్రమ ప్రధానమైన గ్రామాలను రోడ్లతో కలిపేందుకు వినియోగించడం జరుగుతుందని రాష్ట్ర మంత్రి తెలియచేశారు.

అకివీడునుంచి వీటివిపట్నం వివణు నాలను నిర్మించాలని. అర్డినెన్స్‌ను ఎత్తివేయాలని ప్రదర్శకులు కోరారు.

ఉద్యోగులు నేటినుంచి "రూలు ప్రకారమే పని" చేస్తున్నట్టు, ఇలా ఈ నెల 26 వరకు కొనసాగించ దలచినట్టు తెలుస్తున్నది.

తొలుగవ ప్రణాళికకు అమెరికా సహాయం

తగ్గితే స్వంతవనరులపై ఆధారపడవలసి రాగలదని శ్రీ మురార్జీదేశాయ్ సూచన

కామన్‌వెల్త్ దేశాల ఆరిక మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి ఉపప్రధాని లండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23—

విదేశీ సహాయం లభ్యంకాని పక్షంలో దేశ నాలుగవ ప్రణాళికను "మన స్వంత వనరుల" ప్రాతిపదికగా రూపొందించుకొనవలసి వుంటుందని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నే డిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ వివరించారు.

కామన్‌వెల్త్ దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి లండన్ వెళ్ళబోయే ముందుగా విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ మురార్జీ పై విధంగా అన్నారు.

ఈ ఏడాది తన విదేశ సహాయం కార్యక్రమాన్ని 16190 లక్షల డాలర్ల మేరకు అమెరికన్ కాంగ్రెసు తగ్గించిన దృష్ట్యా, మన దేశ చతుర్థ ప్రణాళిక దెబ్బతినగలదా అని పత్రికలవారు ప్రశ్నించడం జరిగింది.

విదేశ సహాయ కార్యక్రమాన్ని అమెరికన్ కాంగ్రెసు తగ్గించిన పక్షంలో, సహజంగా ఇతర దేశాలకు అమెరికా లభ్యం చేసే సహాయం తగ్గగలదని శ్రీ మురార్జీ వివరించాడు.

"మన చతుర్థ ప్రణాళిక ఎక్కువగా అమెరికా సహాయంపై ఆధార పడివుంది. అమెరికా తన సహాయాన్ని తగ్గించిన పక్షంలో, మనకు లభ్యమయ్యే స్వంత వనరుల ప్రాతిపదికపై చతుర్థ ప్రణాళికను రూపొందించుకొనవలసి వుంటుంది" అని శ్రీ మురార్జీ స్పష్టం చేశారు.

అమెరికా సందర్శించినప్పుడు వి. ఎస్. 480 కింద తక్కువ సహాయాన్ని వెంటనే సప్లయి చేయవలసిందిగా అమెరికా ప్రభుత్వాన్ని అభ్యర్థించగలరా అని ఒక విలేకరి ప్రశ్నించగా "నేను అడగబోవడం లేదు" అని శ్రీ మురార్జీ సమాధాన మిచ్చారు.

కామన్‌వెల్త్ దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం తాను లండన్ వెళుతున్నట్టు శ్రీ మురార్జీ తెలియజేశారు. అక్కడనుంచి అంతర్జాతీయ ద్రవ్య సహాయనిధి, ప్రపంచం బ్యాంకి సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం శ్రీ మురార్జీ వాషింగ్టన్ వెళతారు.

స్టెర్లింగ్ ప్రాంతం పటిష్ఠం గావించడానికి ఏమైనా ఇండియా సూచించగలన్నదా అని ప్రశ్నించగా అట్టి సూచనను చేయవలసింది బ్రిటన్ ప్రభుత్వమేనని శ్రీ దేశాయ్ చెప్పారు. బ్రిటన్ ఇప్పటికే ఒక పథకాన్ని రూపొందించినదని ఆయన అన్నారు.

శ్రీ దేశాయ్‌కి విమానాశ్రయంలో కేంద్ర మంత్రులు శ్రీ వై.బి. చవాన్, శ్రీ జి.ఎస్. పాఠక్, శ్రీ కె. కె. షా, శ్రీ కె. సి. పంత్, డాక్టర్ చంద్రశేఖర్, మరి పలువురు పార్లమెంటు సభ్యులు. ఆర్థిక మంత్రిత్వశాఖ అధికారులు వీడ్కోలు చెప్పారు.

రాష్ట్రపతికి గౌరవ బిరుదు

ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 23— వచ్చే నెల 6వ తేదీన జరిగే ఉస్మానియా విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాల సందర్భంగా జరిగే ప్రత్యేక స్నాతకోత్సవ సభలో రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌కు, మరి ఏడుగురు వివిధ రంగాలలోని ప్రముఖులకు గౌరవ పట్టాలను ఉస్మానియా విశ్వవిద్యాలయం యివ్వబోతున్నది.

సల్లబ్యాడ్జీలతో హైదరాబాద్ కేంద్రోద్యోగుల ప్రదర్శనలు

తొలగింపబడినవారిని తిరిగి ఉద్యోగాలలో చేర్చుకొనవలసిందిగా అభ్యర్థన

హైదరాబాద్, సెప్టెంబర్ 23—

ప్రభుత్వ చర్యలకు గురిఅయిన వారినందరిని తిరిగి చేర్చుకొనవలసిందిగా కోరుతూ నే డిక్కడ వందలాది కేంద్ర ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో తమ తమ ఆఫీసుల ఎదుట సల్లరంగు బాడ్జీలు ధరించి ప్రదర్శనలు జరిపారు

అకౌంటెంట్ జనరల్, పోస్టుమాస్టర్ జనరల్, టెలిఫోన్స్ డిస్ట్రిక్టు మానేజర్ టెలిఫోను ఎక్సుఛేంజ్ కార్యాలయాలవెదుట ప్రదర్శనలు జరిగాయి.

కరవుభత్యాన్ని మూలవేతనంలో కలపాలని, అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనాన్ని నిర్ణయించాలని, ఆర్డినెన్స్‌ను ఎత్తివేయాలని ప్రదర్శకులు కోరారు.

ఉద్యోగులు నేటినుంచి "రూలు ప్రకారమే పని" చేస్తున్నట్టు, ఇలా ఈ నెల 26 వరకు కొనసాగించ దలచినట్టు తెలుస్తున్నది.

భూమిశిస్తు హెచ్చింపు చట్టంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు

అప్పీలు చేసిన శ్రీ బెడలం రామమూర్తికి సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23— 1967 ఆంధ్రప్రదేశ్ భూమి శిస్తు హెచ్చింపు చట్టంలోని 13 వ సెక్షన్ సక్రమమైనదేనని భావిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చెప్పిన తీర్పుపై, అప్పీలు చేసుకొనడానికి శ్రీ బెడలం రామమూర్తికి సుప్రీం కోర్టు నేడు ప్రత్యేక అనుమతిని మంజూరు చేసింది.

ఈ చట్టంక్రింద భూమిశిస్తు వసూళ్ళను నిలుపుదల చేయాలని కోరుతూ దాఖలు చేసుకున్న దరఖాస్తును కోర్టు తోసిపుచ్చింది.

రాష్ట్రంలోని ప్రతిభూమిపైనను భూమిశిస్తు విధించి వసూలుచేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుండాలని ఆ సెక్షన్ సూచిస్తున్నది.

1968 సెప్టెంబర్ 24 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ విదియ
విదియ: మ॥ 12.15 చిత్త: రా॥ 8.17
తే. వర్జ్యం: ఉ॥ 6.52 వరకు
.. రా॥ 2.27 .. 3.51 ..

1968 సెప్టెంబర్ 25 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ తదియ
తదియ: ఉ॥ 9.43 స్వాతి: సా॥ 6.28
వర్జ్యం: రా॥ 12.38 నుంచి 2.06 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

వైజ్ఞానిక విజయం

రష్యా మరొక రోదసీ విజయం సాధించింది. అది ప్రయోగించిన "జాండ్-5" రోదసీ నౌక చంద్రుని చుట్టూ ప్రదక్షిణం చేసి భూమి మీదికి సురక్షితంగా తిరిగి వచ్చింది.

ఈ విధంగా ఒక రోదసీ నౌక చంద్రుని సమీపించి తిరిగి రావడం ఇదే మొదటిసారి. ఇంతకుముందు రష్యా ప్రయోగించిన ఒక రోదసీ నౌక భూమికి తిరిగి రావడానికిబదులు సూర్యుని దిశగా ప్రయాణం చేసింది.

ఆ వైఫల్యం తర్వాత రష్యన్ శాస్త్రజ్ఞులు తమ కొత్త ప్రయోగానికి హెచ్చుగా ప్రచారం చేయకుండా జాగ్రత్తపడినట్టున్నారు. తాము ఈనెల 15వ తేదీన ప్రయోగించిన "జాండ్-5" రోదసీ నౌక అసలు ప్రయోజనాన్ని గోప్యంగా వుంచారు. ఏవో పరిశోధనలకోసమని మాత్రమే వారు వెల్లడించారు.

మొదటగా బ్రిటన్‌లోని జోడ్రెల్ బ్యాంక్ పరిశోధనాలయం రష్యన్ ప్రయోగం అసలు ఉద్దేశాన్ని వెల్లడించింది. కాని, ఆ తర్వాతకూడా దాన్ని రష్యన్ విదేశాంగశాఖ ఖండించింది. చివరికి ప్రయోగం విజయవంతమైన దనుకున్న తర్వాత మాత్రమే రష్యన్లు దాన్ని వెల్లడించారు.

ఏమైనా, రష్యన్ ప్రయోగం ఈనాటి వరకు అంతరిక్షంలోనికి జరిగిన ప్రయోగాలన్నిటిలోకి విశిష్టమైనదనే చెప్పాలి. చంద్రుని గురించిన రహస్యాలు ఇదివరకే శాస్త్రజ్ఞులకు స్పష్టంగా తెలిసిపోయాయి. అమెరికనులు, రష్యనులు చేసిన అనేక ప్రయోగాలవల్ల, వారు పంపిన రోదసీనౌకలవల్ల చంద్రగోళ స్వరూప, స్వభావాలు, అక్కడి పరిస్థితులు, మానవుడు దిగడానికి నిరపాయకరమైన ప్రదేశాలు, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలు మొదలైనవన్నీ వారికి కరతలామలకమైనాయి. మొన్నటి ప్రయోగంతో చంద్రునివద్దకు పంపిన నౌకను తిరిగి తీసుకురావడం కూడా రష్యన్లు సాధించారు.

అయితే, వెంటనే మానవునితో రోదసీ నౌకను పంపడానికి ఇంకా అధిగమించవలసిన అవరోధాలు కొన్ని వున్నాయి. వీటిలో ముఖ్యమైనది చంద్రునిలో దిగిన రోదసీ నౌకను తిరిగి సురక్షితంగా భూమికి తీసుకురావాలి. చంద్రమండలంలో రోదసీనౌకను సురక్షితంగా దింపడం సాధించిన తర్వాత సాధించవలసిన ముఖ్యవిషయం ఇదే. ఇప్పుడు రష్యా చేసిన "జాండ్-5" ప్రయోగం ఆ లక్ష్యాన్ని మరింత సన్నిహితం చేసింది.

"జాండ్-5" రోదసీ నౌక చంద్రమండలానికి 1210 మైళ్ళ సమీపంగా వెళ్ళింది. దాని చుట్టూ ప్రదక్షిణం చేసింది. శాస్త్రజ్ఞులు నిర్దేశించిన ప్రకారం తిరుగు ప్రయాణం చేసి గత శనివారంనాడు ముందుగా నిర్ణయించిన స్థలంలో-హిందూమహాసముద్రంలో-భద్రంగా దిగింది. సోవియెట్ రోదసీ నౌకలు రష్యన్ భూభాగంలో కాకుండా ఇతరత్రా దిగడం ఇదే మొదటిసారి. బహుశా చంద్రలోకం వంటి సుదూర స్థలం నుంచి తిరిగివచ్చే నౌకను తమ భూభాగంలో దిగేట్టుచేసే ప్రక్రియ రష్యన్ శాస్త్రజ్ఞులకు ఇంకా పట్టుబడలేదనుకోవాలి. ఈ ప్రక్రియను సాధించడం కోసం వారు మరొక ప్రయోగాన్ని ఇదే విధంగా చేయగలరని భావించవచ్చు.

కాని, మానవునితో రోదసీ నౌకను పంపడానికి ముందు ఇంకా జరగవలసిన తతంగం వుంది. చంద్రుని చుట్టూ తిరిగే రోదసీ నౌక నుంచి మరొక వాహనాన్ని చంద్రుని ఉపరితలంపై దింపడం, దాన్ని తిరిగి బయలుదేరతీసి రోదసీ నౌకలోనికి చేర్చడం, అక్కడి నుంచి భూమి మీదికి తీసుకురావడం మొదలైన కార్యక్రమాలుజరగవలసివున్నాయి. ఇవికూడా పూర్తి కాగానే రష్యా మానవునితో ప్రయోగం చేయవచ్చు. ఇది ఈ సంవత్సరాంతంలోపునో, లేదా వచ్చే సంవత్సరం ప్రారంభ మాసాలలోనో సాధ్యం కావచ్చునని పాశ్చాత్యవైజ్ఞానికవేత్తలు భావిస్తున్నారు.

ఏమైనా, మొన్నటి ప్రయోగంతో అమెరికా కంటె రష్యా చంద్రలోకయాత్రా కార్యక్రమంలో ముందున్నదని వెల్లడైంది. అమెరికా 1969 అంతంనాటికో, లేదా 1970 లోనో మాత్రమే మానవుడిని చంద్రగోళంలోనికి పంపే ప్రయత్నం చేయగలదని తెలుస్తున్నది. ఈలోగానే రష్యన్లు చంద్రలోక యాత్రను సాధించవచ్చు. రోదసీ ప్రయోగాలు మొదటి స్పుట్నిక్‌తో 1957 లో ప్రారంభమైన నాటి నుంచి అనేక విషయాలలో రష్యనులే తొలి విజయాలను సాధించారు.

అమెరికా, రష్యాలలో ఏ దేశం అంతరిక్షంలో తొలి విజయం సాధించినా అది మానవాళికే గర్వకారణం. దానికి అన్ని దేశాలవారు సంతోషిస్తారు. అయితే, ఆకాశమండలంలో సాధిస్తున్న వైజ్ఞానిక విజయాలను పోలిన వాటిని, అంతకంటె మహత్తరమైనవాటిని, అంతకంటె సామాన్యమానవ జీవితాన్ని మరికొంత సుఖమయం చేయగల వాటిని భూమండలంపై కూడా సాధించడానికి అమెరికా, రష్యాలు ఎందుకు ప్రయత్నించరాదు? అది మరింత హర్షకారణం, గర్వహేతువు కాదా?

దుర్భిక్ష పరిస్థితి

రాష్ట్రంలో దుర్భిక్ష నివారణకు పదిహేను కోట్లు ఖర్చు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మొన్న నిశ్చయించింది. ఇందులో అక్టోబరు, నవంబరు నెలలకు ఖర్చుచేయడానికి అయిదు కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయడానికి కూడా నిశ్చయించింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ఇది ముదావహమైన నిర్ణయమే.

ఆంధ్రప్రదేశ్ ఇటీవలికాలంలో ఎన్నడు ఎరుగనంతటి తీవ్ర దుర్భిక్షానికి ఈ ఏడాదిలోనైంది. ఈ సంవత్సరం వర్షపాతం చాలా స్వల్పం. నాట్లు ఆలస్యంగా పడడమో, అసలు పడకపోవడమో, పడినట్లు కూడా ఎండిపోవడమో జరిగింది. అందువల్ల ఈ సంవత్సరం పంట చాలవరకు పోయినట్టే లెక్క. 15 లక్షల టన్నుల వరకు బియ్యం కొరత వుంటుందని రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు చెబుతున్నారు.

రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర ప్రభుత్వాధికారులబృందం కూడా పరిస్థితి తీవ్రతను గుర్తించినట్టు దాని నాయకుడు శ్రీ డి. డి. సాథే చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది. క్రిందటి ఏడాదికంటె రాష్ట్రంలో అనావృష్టి దుష్ఫలితం తీవ్రంగా వున్నదని ఆయన చెప్పారు. అందుచేత రాష్ట్రానికి కేంద్రం సత్వర సహాయం అందించవలసిన ఆవశ్యకత కలదని ఆయన అంగీకరించారు.

రాష్ట్రానికి అదనపు సహాయం చేయవలసిన ఆవశ్యకతపై కేంద్రానికి ఏవైనా అనుమానాలుంటే అది పంపించిన నిపుణులే వెల్లడిస్తున్న అభిప్రాయాలు వాటిని నివృత్తి చేయగలవని ఆశించవచ్చు. నిపుణులబృందం నివేదిక అక్టోబరు మొదటివారంలో కేంద్రానికి అందనున్నది. దాన్ని కేంద్రం పరిశీలించడం త్వరలో పూర్తి చేసి చేయవలసిన సహాయాన్ని నిరాలస్యంగా నిర్ణయించగలదని కూడా ఆశించవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వం దుర్భిక్ష నివారణకు చేయనున్న 15 కోట్ల రూపాయల ఖర్చు అత్యవసరమైనదనడంలో సందేహం లేదు. అయితే, మొత్తం రాష్ట్రాన్ని ఆవహించిన దుర్భిక్షాన్ని తొలగించడానికి ఈ సహాయం చాలుతుందా అని అనుమానం అంతేకాదు. ఇప్పుడు ఇంత భారీఎత్తున ధనవ్యయానికి సిద్ధపడిన ప్రభుత్వం ఏ రెండు మూడేళ్ళ క్రిందటనో జాగ్రత్తపడి వుంటే దుర్భిక్షనివారణ మరింత సులభమయ్యేది కదా అనిపిస్తున్నది. ఏ సంవత్సరం అనావృష్టి తటస్థిస్తుందో ఎవరు చెప్పలేరు. కనుక, ముందు జాగ్రత్తగా గొట్టపు బావుల త్రవ్వకం వంటి చర్యలను గైకొనివుంటే ఇప్పుడు తాత్కాలిక సహాయానికి ఖర్చుచేసే దానికంటె తక్కువ ఖర్చుతోనే శాశ్వత నివారణ చర్యలు జరిగి వుండేవి కాదా?

ఇండో-సోవియెట్ చర్చల తెరవెనుక....

మొన్న ఢిల్లీలో సోవియెట్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ వికోర్యావిన్ నాయకత్వాన రష్యన్ ప్రతినిధివర్గానికి "గొంతులో వచ్చి వెక్కాయ" వచ్చట్టు అయింది.

ఈ చర్చలు అయిదు రోజుల పాటు సాగినా, ఇండియాకు సంబంధించినంత వరకు రెండు ప్రశ్నలు అవగాహనారహితంగా వుండిపోయాయి.

మొదటిది-పాకిస్తాన్‌కు ఆయుధాలను అమ్మడానికి రష్యా చేసిన నిర్ధారణాన్ని బట్టి, కాశ్మీర్ విషయంలో దాని వైఖరిలో ఏదైనా మార్పు వచ్చిందా?

రెండవది: చెకోస్లొవాకియాపై వార్సా రాజ్యాలు జరిపిన దాడిని ఇండియా-మొత్తానైనా-నిరసించడం వల్ల రష్యానుంచి మనకు లభించే ఆయుధ ఆర్థిక సహాయం అద్యతన భావిలో తగ్గుతుందా?

ఇండియాను ఆందోళన పరుస్తున్న మరికొన్ని సమస్యలుకూడా ఈచర్చలలో ప్రస్తావనకువచ్చాయి. చైనా తనవని పేర్కొంటున్న కొన్ని భారతీయ భూభాగాలను రష్యన్ చిత్రపటాలలో ఇండియావిగా చూపకపోవడం రష్యాలోని "రేడియో పీస్ అండ్ ప్రోగ్రెస్" ప్రసారం చేస్తున్న వార్తలు ఇండియా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకొనడం కాదా?

ఇలాంటి చర్చలను సోవియెట్ యూనియన్ కమ్యూనిస్టేతర రాజ్యంతో జరపడం ఇదే ప్రథమం. ఈ సంవత్సరారంభంలో ప్రధానికొసిగిన్ ఇండియా సందర్శించినప్పుడు ఆయనకు, శ్రీమతి ఇందిరా గాంధికి జరిగిన ఒప్పందం పరిధిగా ఈ సంభాషణలు జరిగాయి. ప్రపంచ పరిస్థితిపై పరస్పరం అభిప్రాయాలు తెలుసుకొనడానికి ఉభయ దేశాల ఉద్యోగి బృందాలు అప్పుడప్పుడు మాస్కోలోను, ఢిల్లీలోను కలుసుకుంటూ వుంటారు.

మాస్కోకు రావలసిందిగా ఆగస్టులో భారతీయ బృందాన్ని రష్యా ఆహ్వానించింది. అయితే, అప్పట్లో ఇండియా పార్లమెంటు సమావేశంలో వున్నందున సెప్టెంబర్‌లో ఇండియాలోనే ఆ సమావేశం జరుగనగునని ఇండియా ప్రభుత్వం సూచించింది.

రష్యా దృష్టినుంచి చూస్తే, ఈ సంభాషణలు బాలాదురదృష్టకరమైన పరిస్థితులలో జరిగాయి. పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాలను సప్లయి చేస్తున్నందువల్లనూ, చెకోస్లొవాకియా అది దాడి చేసినందువల్లను ఇండియా [illegible] సన్నగిల్లిపోయింది.

సమాధానంలేని ప్రశ్నలు

ఈ సమస్యలన్ని చర్చకు రాగలవని భావించబడింది. కాని, ఈ చర్చల విమ్మట వెలువడిన సంయుక్త ప్రకటనలో వాటి ప్రసక్తి ఎక్కడా లేదు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఆయుధాల పోటీని ప్రోత్సాహించడల తమ వుద్దేశం కాదని సోవియెట్ రష్యా తరఫున ఇండియా ప్రతినిధి వర్గానికి హామీ యివ్వబడింది. కాని, ఇది ఇండియా ప్రతినిధి వర్గానికి నచ్చివుండదు.

పాకిస్తాన్‌కు ఆయుధాల అమ్మకం వ్యాపారపద్ధతిపై వుంటుందని, ఇండియాకు సోవియెట్ యూనియన్ మొత్తం విక్రయించే ఆయుధాలలో అరవశాతం కంటె హెచ్చు పాకిస్తాన్‌కు విక్రయించడం జరగదని రష్యన్ ప్రతినిధివర్గం హామీనిచ్చింది. అయితే, ఇది చాలా అస్పష్టమైన హామీ.

కాశ్మీర్ పట్ల వైఖరి మార్పు?

పోతే, కాశ్మీర్ విషయంలో రష్యా వైఖరి కూడా ఇండియాలో ఆందోళన కారణ మౌతున్నది. కాశ్మీర్ విషయంలో ఒకప్పుడు ఇండియాను ఆసంతృప్తిగా, నిర్ద్వంద్వంగా సమర్థించిన సోవియెట్ యూనియన్ ఇప్పుడు ఆ సమస్యపై తాటస్థ్యం వహించిందన్న అనుమానం కలుగుతున్నది. దాన్ని గురించి దౌత్యస్థాయిలో రష్యాను కదిలిస్తే, ఇండియాతో మైత్రిని కోల్పోయే పద్ధతిలో పాకిస్తాతో కామెన్నడూ మైత్రిని నెరపబోమని రష్యా చెబుతున్నది. కాశ్మీర్ ఇండియాలో భాగమన్న వాదాన్ని రష్యా సమర్థిస్తూ వుంటుంది. కాని, కాశ్మీర్ వివాదం త్వరగా పరిష్కారం కావాలని అది కోరుతున్నది.

కాగా, భద్రతా సంఘంలో పాకిస్తాన్ కనక కాశ్మీర్ సమస్యను లేవనెత్తితే, రష్యా వీటో ప్రయోగిస్తుందన్న హామీ లేదు. ఈ సమస్యపై ఇండియా ఆశించదగింది ఏమంటే, రష్యా ప్రతినిధి కనీసం తటస్థంగా వుండవచ్చు.

ఇండియా రష్యాతో విభేదించే సమస్యల ప్రస్తావన వచ్చినప్పుడు రష్యన్ ప్రతినిధులు మౌనముద్ర ధరిస్తున్నారు. కాగా, కాశ్మీర్ సమస్యపై రష్యా వైఖరి మారకుండా వుంటుందని ఇండియా ఇక భావించరాదు. పోతే, చెకోస్లొవాకియా సమస్యపై కూడా రష్యా తప్పించుకునే వైఖరిని అవలంబిస్తున్నది. ఈ విషయమై కూడా ఇండియా, రష్యాల మధ్య ఏకాభిప్రాయం లేదు. దీన్ని బట్టి, రష్యా సహాయం విషయం ఇండియా ఆలోచించవలసి వస్తున్నది. ఈ విషయాన్ని గురించి చర్చించడానికి ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ మాస్కోను సందర్శిస్తున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వాన్ని గురించి సోవియెట్ యూనియన్ ఏమనుకుంటున్నదన్న దానిపై అంతా ఆధారపడి వుంది. మన విధానాలను మితవాదం ప్రాతిపదికగా పునరుద్ధరించాలని పనదేశంలోని మితవాద పక్షాలు జనసంఘం, స్వతంత్ర పార్టీలు వచ్చే కొద్దినెలలో ఒత్తిడి ప్రారంభించగలవు. ఇండియా ప్రభుత్వం అప్పుడే సెంట్రిస్టు విధానాలను ప్రారంభిస్తున్నట్టు రష్యా భావిస్తున్నది.

అయితే, రష్యా కనుక ఇండియాకు పెద్దఎత్తున ఆర్థిక సహాయం చేస్తే, పాకిస్తాన్‌కు దాని ఆయుధాల సప్లయివల్లను, చెకోస్లొవాకియాపై దాడి వల్లను ఇండియాలో రష్యాపై ఏర్పడిన అసంతృప్తి తగ్గవచ్చు. ఇండియా విదేశాంగ విధానకర్తలు ఇదే విషయాన్ని గురించి ఆలోచిస్తున్నట్టున్నారు.

పోతే, చైనాలో వస్తున్న పరిణామాలను గురించి రష్యా, భారత ప్రతినిధి వర్గాలమధ్య ఏకాభిప్రాయం ఏర్పడ్డం గమనార్హం. దీన్నిబట్టే చదుర్థ ప్రణాళికకు రష్యా ఉదారంగా సహాయం చేయగలదని ఆశించడానికి అవకాశం ఏర్పడుతున్నది.

(నా॥ఎన్)

ఢిల్లీ లేఖ

బీహార్‌లో నాలుగు వామపక్షాల ఫ్రంట్ ఏర్పాటుకు యత్నం

పాట్నా, సెప్టెంబర్ 23— రానున్న మధ్యంతరం ఎన్నికలలో ఎన్నికల పొత్తుకు అనుకూలంగా నేడు ఇక్కడతో ముగిసిన బీహార్‌లోని నాలుగు వామపక్షాల నాయకుల సమావేశంలో ఏకాభిప్రాయం కానవచ్చింది.

వివరాలను రూపొందించే నిమిత్తం నాయకులు తిరిగి 25 వ తేదీన సమావేశమౌతారు.

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న వామపక్షాల ఫ్రంటుకు ప్రాతిపదిక కాగల కనీసకార్యక్రమాన్ని కూడా వారు రూపొందిస్తారు.

ఎస్. ఎస్. పి., మితవాద కమ్యూనిస్టు, పి. ఎస్. పి. లోకతాంత్రిక్ కాంగ్రెసుపక్ష నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కచ్ అవార్డు అమలు

స్టే మంజూరుకు సుప్రీంకోర్టు తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23— కచ్ అవార్డు అమలు చేయడాన్ని నిలిపివేస్తూ "స్టే" ఉత్తర్వు జారీ చేయాలని శ్రీ శివ సమాల్ శర్మ దాఖలు చేసిన దరఖాస్తును సుప్రీం కోర్టు నేడు తోసిపుచ్చింది.

దేశభూభాగంలో ఏ భాగాన్ని యినా శాసనం చేయకుండా విడగొట్టడానికి ప్రభుత్వానికి అధికారం లేదన్న కారణంపై కచ్ అవార్డును సవాల్ చేస్తూ శ్రీ శర్మ రిట్ పిటిషన్ దాఖలుచేశారు.

ఇండియాలోని ఏ ప్రాంతాన్ని బదిలీ చేస్తున్నట్టు కాదన్న కారణంపై స్టే ఇవ్వవలదని భారత ప్రభుత్వం కోరింది.

చేపూదువద్ద ఒక నదిలో పడవ బోల్తా పడగా ఇద్దరు స్త్రీల జాడ తెలియడంలేదని కాకినాడ వార్త.

గుంటూరు జిల్లాలో నాటుపొగాకు నిల్వలు

విడుదలకు కేంద్రం సహాయం చేయగలదని వ్యవసాయమంత్రి శ్రీ జగ్జీవన్ రామ్ హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 23—

గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారులవద్ద పేరుకుపోయిన నాటుపొగాకు నిల్వలన్ను విడుదల చేయడానికిగాను ఇంతవరకు ఇచ్చిన అయిదు లక్షలు కాకుండా అదనంగా నిధులను జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్యకు ఇవ్వడానికి కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ హామీ ఇచ్చినట్టు శాసన సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య నేడిక్కడ విలేకరులతో అన్నారు.

అమ్మకంకాక విలవగా పడివున్న నాటుపొగాకుపై ఎక్సయిజు సుంకాలను ఎత్తివేయవలసిందిగా తమ మంత్రిత్వశాఖ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖకు సిఫారసు చేసినట్టు శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నారు.

గుంటూరు జిల్లాలోని బాపట్ల తాలూకా వంతరావూరు ఫార్కాలోను, ఒంగోలు తాలూకా దుద్దుకూరు ఫార్కాలోనే ఉత్పత్తిదారులవద్ద అమ్మకం కాక 45 వేల టన్నుల నాటు పొగాకు పడివున్నట్టు శ్రీ కోటయ్య కేంద్ర మంత్రికి తెలియజేశారు.

పొగాకు ధర క్వింటాలుకు 250 రూపాయల నుంచి వందకన్న తక్కువగా పడిపోతే ఎక్సయిజు సుంకం క్వింటాలుకు 216 రూపాయలు వున్నది.

ఇంతవరకు ప్రభుత్వం కేటాయించిన అయిదు లక్షలలో ఎక్సయిజు సుంకంకూడా చెల్లించవలసివస్తే నిజంగా ఉత్పత్తిదారులకు సహాయకారి కాదని ఆయన అన్నారు.

ఢిల్లీనుంచి శ్రీ కోటయ్య నేడే తిరిగి వచ్చారు.

నూజివీడు కుటుంబ నియంత్రణ శిబిరంలో కృషి

నూజివీడు, సెప్టెంబరు 23— ఇక్కడ నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ శిబిరంలో 20వ తేదీ వరకు 470 ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేశారు.

ట్యూబెక్టమీ క్యాంపు 30వ తేదీవరకు వుంటుంది.

ట్యూబెక్టమీ కొరకు వచ్చినవారితో అపెండెక్టమీలు. ఎపిపిల్లలకు భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు.

2 నెలలలో తిరిగి రాష్ట్ర ఎన్.జి.వోల ఆందోళన

శ్రీ శ్రీరాములు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 23— కనీస వేతనాలు కావాలన్న తమ కోర్కెలను సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు రెండు నెలల తరువాత తీవ్రమైన ఆందోళన చేస్తారని ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు ఇక్కడ ప్రకటించారు.

యు. ఎన్. ఐ. వార్తాసంస్థకు చెందిన ప్రముఖ పత్రికా రచయిత శ్రీ డి. సీతారామ్ కలకత్తాకు బదిలీఅయిన సందర్భంలో ఆయన గౌరవార్థం నాన్ గెజిటెడ్ ఉద్యోగులు జరిపిన విందుకు సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ శ్రీరాములు అలాఅన్నారు.

ఏ కార్మిక సంఘమైనా కావలసిన ఉత్సాహ శక్తిని శ్రీ సీతారామ్ నుంచి పొందవచ్చునని శ్రీ శ్రీరాములు అన్నారు.

శ్రీ సీతారామ్‌తో తనకుగల పరిచయాన్నంతటిని ఆయన ప్రస్తావించారు.

ఈ సందర్భంలోనే శ్రీ రాజ్ బహదర్ గౌర్, శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, శ్రీ మోహిత్‌సేన్, శ్రీ విజయ భాస్కర్‌లు ప్రసంగించారు.

కేరళ పరిపాలన వ్యవహారాలలో కేంద్రం జోక్యం

యునైటెడ్ ఫ్రంట్ సమన్వయ సంఘం కన్వీనర్ విమర్శ

కొట్టాయం, సెప్టెంబర్ 23— రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించకుండా కేరళలోకి కేంద్ర రిజర్వు పోలీసు దళాలను పంపడం రాష్ట్ర పరిపాలనా వ్యవహారాలపై జోక్యం చేసుకొనడమేనని కేరళ యునైటెడ్ ఫ్రంట్ సమన్వయసంఘం కన్వీనర్ శ్రీ అయికోడన్ రాఘవన్ నేడిక్కడ పేర్కొన్నారు.

గురువారంనాడు కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మె చేసినప్పుడు శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన చర్య లన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం గైకొన్నదని శ్రీ రాఘవన్ నేడు పత్రికా గోష్ఠిలో వివరించారు.

శాంతి భద్రతలు పరిరక్షణకే కేంద్రం జారీ చేసిన ఆర్డినెన్స్ అభిమతానికి సక్షమై, ఇతర రాష్ట్రాలకంటె ముఖ్యంగా ఢిల్లీలో కంటే ఉత్తమ పరిజ్ఞానం కేరళ సాధించినదని శ్రీ రాఘవన్ అన్నారు.

ఆర్డినెన్సు ప్రకారం సమ్మెదారులను అరెస్టు చేయనందువల్ల కేరళ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించినట్టు ఆరోపించవలసివస్తే, సమ్మెలో పాల్గొన్న వారి నందరినీ ఇతరరాష్ట్రాలకూడా అరెస్టు చేయలేదని, అప్పుడు ఆ రాష్ట్రాలలో కూడా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించినట్టు ఆరోపించాలని ఆయన అన్నారు.

ఢిల్లీలో మంత్రుల ఆఫీసుల వద్ద 'ధరణ' జరపాలట

కేరళ మంత్రులకు జాతీయ ఎస్.ఎస్.పి. సూచన

కొచ్చిన్, సెప్టెంబర్ 23— కేరళకు "తగినంత మేరకు" బియ్యాన్ని సప్లయి చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని వత్తిడిచేసే నిమిత్తం, అవసరమైతే, రాష్ట్రీయునైటెడ్ ఫ్రంట్ నాయకులు, మంత్రులు ఢిల్లీలోని కేంద్ర మంత్రుల ఆఫీసుల ఎదుట "ధరణ" జరపాలని నేషనల్ సంయుక్త సోషలిస్టు పార్టీ కేరళ కమిటీ నేడు సూచించింది.

పార్టీ కేరళ కమిటీ విన్న ఇక్కడ సమావేశమై, రాష్ట్రానికి ఈ నెల బియ్యం సప్లయి క్రమంగా లేకపోవడం పట్ల ఆందోళన వెలిబుచ్చింది.

ఎట్టి పరిస్థితులలోను ప్రస్తుత రేషన్‌ను తగ్గించడానికి వీలులేదని, అందుకు ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని సూచిస్తూ సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది.

రాష్ట్ర ఎస్.ఎస్.పి. చైర్మన్, శాసన సభ్యుడు శ్రీ కె.వి. శివరామ భారతి అధ్యక్షత వహించారు.

ప్రయివేట్ ప్రాక్టీసు విరమణకు అలవెన్సు

సివిల్ సర్జన్లతో సమానంగా తమకు ఇవ్వాలని అసిస్టెంటు సర్జన్ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 23—

గరిష్ఠ పరిమితి విధించకుండా సివిల్ సర్జన్లతో సమానపాయిగా మూలవేతనంలో 50 శాతం నాన్-ప్రాక్టిజింగ్ అలవెన్సుక్రింద చెల్లించవలసిందని రాష్ట్ర సివిల్ అసిస్టెంట్ సర్జనుల సంఘ కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీసు నిషేధం నవంబరు 1 నుంచి అమలులోకి రాగానే 33 1/3 శాతంఅసిస్టెంట్ సర్జనులకు, సివిల్ సర్జనులకు 50 శాతం చెల్లించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

కార్యవర్గం ఇటీవల డాక్టర్ డి. ఎస్. ఎస్. ప్రసాద్ అధ్యక్షతన సమావేశమైంది.

అసిస్టెంట్ సర్జనుల స్కేలును 325-700 నుంచి 450-1300 వరకు పెంచవలసిందిగా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్లిష్ట పరిస్థితిలో వున్న దృష్ట్యా తాము కేంద్ర ప్రభుత్వోద్యోగుల "క్లినిక్స్" నుంచి వచ్చే సొమ్మును వదులుకోవడానికి సిద్ధంగా వున్నామని, అయితే తమ కోర్కెలను తీర్చడానికిగాను ఆ సొమ్మును వినియోగపరచవలసిందని సమావేశం తీర్మానించింది.

సమస్యలను అధికారులతో చర్చించడానికి కార్య నిర్వాహక వర్గం సభ్యులను అనుమతి నిచ్చింది.

తమ కోర్కెలను ప్రభుత్వం మన్నించని పక్షంలో తీసుకొనవలసిన భవిష్యత్ చర్యలను నిర్ణయించడానికిగాను అక్టోబరు 12, 13 తేదీలలో రాష్ట్ర సర్వ సభ్య సమావేశం జరుగుతుంది.

ప్రయివేట్ ప్రాక్టీసును నిషేధిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎం. వాసుదేవరావు చేసిన పత్రికా ప్రకటనను కార్యవర్గం తీవ్రంగా విమర్శించింది.

విజయవాడకు శ్రీ కామకోటి పీఠాధిపతి ఆగమనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 23— కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామి, శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి తమ పరివారంతో నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు.

స్వామి ఉదయం ప్రకాశంబరాజ్ వద్దకు రాగానే పుర ప్రముఖులు మేళతాళాలతో ఎదురేగి నూతనంగా నిర్మించిన కనకదుర్గ స్నానఘట్టానికి తోడ్కొని తెచ్చారు.

శాసనసభ్యులు డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు విజయవాడ పౌరుల తరఫున వారికి స్వాగతంచెప్పి, పుష్కర సమయంలో స్వాములవారు పట్టణంలోనే గడువ నిశ్చయించుకొనడం విజయవాడ పౌరుల మహాద్భాగ్యమని అన్నారు.

శ్రీస్వామివారు స్నానాది కార్యక్రమాలు పూర్తిచేసుకొన్న పిమ్మట శ్రీ విజయేశ్వరాలయాన్ని సందర్శించారు. అనంతరం లబ్బీపేటలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఏర్పాటయిన బసకు వచ్చారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తమండలి తరఫున శ్రీ కుప్పా లక్ష్మీనరసింహారావు స్వాగతపత్రం సమర్పించారు.

కృష్ణానదిలో గ్రహణ స్నానాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 23— సూర్య గ్రహణం నిన్న సాయంత్రం అయిదుగంటలకు ఇక్కడ ప్రారంభ మయినది.

విజయవాడ సమయం, సూర్యాస్తమయకాలం అవడంవల్ల, మబ్బు పట్టడంవల్ల అంతగా కనిపించలేదు.

సూర్యగ్రహణ సందర్భంలో పట్టు, విడుపుల సమయాలలో పేలాదిజనం నిన్న సాయంత్రం ఇక్కడ కృష్ణానదిలో స్నానాలు చేశారు.

విజయనగరంలో ఎల్. ఐ. సి. ఉద్యోగుల ఆందోళన

విజయనగరం, సెప్టెంబరు23 —స్థానిక లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ బ్రాంచి ఆఫీసుకు చెందిన డెవలప్‌మెంటు ఆఫీసర్లు సోమవారంనాడు ఆ ఆఫీసు ఎదుట బైఠాయింపు సమ్మె చేశారు. అంతా శాంతియుతంగా జరిపారు.

పెత్తందారు



"బ్రతికి వుంటే...."

మానవునితో చంద్రమండలాన్ని పరిభ్రమించే నౌక ప్రయోగం

అద్యతన భావిలోనే రష్యన్‌లకు సాధ్యమని జర్మన్, బ్రిటిష్ శాస్త్రజ్ఞుల అభిప్రాయం

"జాండ్-5" యాత్ర సోవియెట్లు సాధించిన రిపపూర్ణత్వానికి చిహ్నమని అమెరికన్ అధికారుల వ్యాఖ్య

బోదమ్, సెప్టెంబర్ 23—

ఈ సంవత్సరాంతంలోగానో, లేదా కనీసం 1969 మొదటి మూడు మాసాలలోగానో ముగ్గురు ప్రయాణంచేసే రోదసీ నౌకలో రష్యన్‌లు చంద్ర ప్రదక్షిణం చేయడం సాధ్యమని నిన్న బోదమ్ అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రకటించింది.

జాండ్-5 రోదసీ నౌకను ప్రయోగించడంలో అద్భుత విజయాన్ని పొందిన సోవియెట్ యూనియన్ చంద్రమండలానికి మానవుని పంపే మహత్తర కృషిలో విజయాన్ని సాధించి, అగ్రగామిగా వెలుగొందగలదన్న అభిప్రాయాన్ని ఈ సంస్థ డైరెక్టర్ హెయిన్ కామినస్కీ వ్యక్తంచేశారు.

ఈ సంవత్సరాంతంలోగాని, లేదా కనీసం 1969 మొదటి మూడు మాసాలలోగాని ముగ్గురు ప్రయాణం చేయగల "సోయుజ్" మాదిరి రోదసీ నౌక చంద్ర మండలాన్ని పరిభ్రమించ గలదన్న విశ్వాసాన్ని ఆయన ప్రకటించారు.

అట్టి ప్రయోగం విజయవంతం కాగానే సోవియెట్ యూనియన్ చంద్రమండలం మీద మానవులను దింపే ప్రయోగాన్ని నిర్వహించగలదని ఆయన సూచించారు.

"జాండ్-5" రోదసీ నౌక విన్న భూమి మీదకు తిరిగి వచ్చినట్లు బోదమ్‌సంస్థ ప్రకటించింది. కాని, ఈ రోదసీ నౌక హిందూ మహాసముద్రానికి బదులు రష్యాలోనే దిగినట్లు అది తెలియజేసింది. అయితే, రష్యా నుంచి అందిన వార్త ప్రకారం ఈ అంతరిక్ష నౌక మొన్న భూమి మీద దిగకుండా నిన్ననే గమ్యాన్ని చేరుకున్నట్టు ఈ సంస్థ వెల్లడించింది.

సర్ బెర్నార్డ్ అభిప్రాయం

లండన్, సెప్టెంబర్ 23— రష్యన్‌లు చంద్రమండలం పరిశోధనకు మానవులతో రోదసీ నౌకను త్వరలో ప్రయోగించడం సుసాధ్యమన్న అభిప్రాయాన్ని విన్న బ్రిటన్‌లోని జోడ్రెల్ బ్యాంక్ అంతరిక్ష పరిశోధనాలయం డైరెక్టర్ సర్ బెర్నార్డ్ వ్యక్తంచేశారు.

సోవియెట్ కొత్త రోదసీ ప్రయోగం తీరుతెన్నులను నిరంతరం పరిశీలించిన బ్రిటిష్ శాస్త్రజ్ఞుల బృందానికి సర్ బెర్నార్డ్ నాయకత్వం వహించారు.

చంద్రమండలం చుట్టూ తిరిగిన రోదసీ నౌకను తిరిగి భూమిమీద దించడంలో విజయాన్ని సాధించిన రష్యన్‌లను ఆయన అభినందించారు.

అద్యతన భావిలోనే మానవులతో ఇదే విధమైన రోదసీ యాత్రను నిర్వహించడం సుసాధ్యమని తాను భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

చంద్రమండలాన్ని సమీపించి, దాని స్వరూప స్వభావాలను మరింత క్షుణ్ణంగా తెలుసుకొనడంలో అమెరికన్‌ల కంటె రష్యన్‌లు గణనీయంగా పురోగమించినట్టు ఈ కొత్త విజయం నిరూపిస్తున్నదని ఆయన అన్నారు.

జేమ్స్ వెబ్ వ్యాఖ్య

వాషింగ్టన్, సెప్టెంబర్ 23— "ఇది రోదసీ పరిశోధనలో ఒక జాతికిగల అగణ్యమైన సంపూర్ణమైన శక్తి సామర్థ్యాలకు ప్రబల నిదర్శనం" అని సోవియెట్ కొత్త రోదసీ విజయాన్ని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నిర్వాహకుడు జేమ్స్ వెబ్ అభివర్ణించారు.

"జాండ్-5" రోదసీ నౌక త్రొక్కిన మార్గంలో మానవులతో అంతరిక్ష నౌకను ప్రయోగించడంలో సోవియెట్లు నిర్విరామంగా నిమగ్నులు కాగలరన్న అభిప్రాయాన్ని వాషింగ్టన్‌లోను, కెప్ కెనెడీలోను అమెరికన్ అధికారులు వ్యక్తంచేశారు.

అట్టి విజయాన్ని సాధించినప్పుడు అటు సిమ్మట కొంది వారాలలోనో, మాసాలలోనో సోవియెట్ రోదసీ యాత్రికులు చంద్ర మండలంమీద ఇరుగు పెట్టడం సుసాధ్యమన్న విశ్వాసాన్ని కూడా వారు వెలిబుచ్చారు.

జాండ్-5 రోదసీ నౌకను హిందూ మహా సముద్రంలో సురక్షితంగా దించడాన్ని బట్టి సోవియెట్ యూనియన్ ఇట్టి ప్రయోగాలను నిర్వహించడంలో పరిపూర్ణత్వాన్ని పొందినట్టు భావించవచ్చునని అమెరికన్ శాస్త్రజ్ఞులు తెలిపారు.

అట్టి రోదసీ నౌకను సురక్షితంగా భూమి మీద దించడం అత్యంత క్లిష్టమైన విషయమని, ముఖ్యంగా గంటకు 25 వేల మైళ్ళ వేగంతో భూమి వాతావరణంలో ప్రవేశించిన రోదసీ నౌకను సురక్షితంగా క్రిందకు దించడం మహత్తరమైన విషయమని వారు పేర్కొన్నారు.

కాగా, సోవియెట్ యూనియన్ కంటె ముందుగానే అమెరికా మహాశక్తిమంతమైన రాకెట్‌ను రూపొందించి, దాని శక్తి సామర్థ్యాలను పరిశీలించినట్టు చెబుతూవచ్చారు. ఆ రాకెట్ "సాటర్న్-5"గా ప్రఖ్యాతి పొందింది. ముగ్గురు ప్రయాణం చేయగల అపోలో-8 రోదసీ నౌకను ఈ రాకెట్ సహాయంతో వచ్చే డిసెంబర్‌లో ప్రయోగించి, చంద్ర ప్రదక్షిణం చేయించడం సాధ్యంకాగలదని కూడా అమెరికన్ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

ఇప్పటి అంచనాల ప్రకారం 1969 డిసెంబర్ కంటె ముందుగా చంద్రమండలానికి మానవులను పంపడం సాధ్యపడదని అమెరికన్‌లు అభిప్రాయపడుతున్నారు.

ఇండియాపై అయూబ్‌ఖాన్ అక్షసు

ముస్లింలపట్ల వివక్షత చూపుతున్నట్టు ఆరోపణ

ఢాకా, సెప్టెంబరు 23— ముస్లింలపట్ల ఇండియా ప్రభుత్వం వివక్షతతో వ్యవహరిస్తున్నట్టు పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఆరోపించారు. ముస్లింలను అణచివేయడం, వారిపట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం జరుగుతున్నదని ఆయూబ్ ఆరోపించారు.

తమ విదేశాంగ విధానంలో భాగంగా ముస్లిం దేశాల మధ్య విభేదాలను రేకెత్తించడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని కూడా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఆరోపించారు.

కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్ పరిష్కారతను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు అయూబ్‌ఖాన్ ఆరోపించారు.

ప్రతి ఎకరం కోరుతున్న ఒక్కో వ్యక్తికి ఒక ఓటు ప్రాతిపదికగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం దేశానికి వినాశకారి. కాగలదని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ విన్న హెచ్చరించారు.

మహాత్మాగాంధి సందేశాలను వ్యాప్తం చేయడానికిగాను మహిళలందరిని మహిళా పాదయాత్రలో పాల్గొన వలసిందిగా మద్రాసు ప్రభుత్వం కోరినట్టు మద్రాసు వార్త.

"ఉద్యోగులపై ప్రతీకార చర్యలు గైకొనవద్దు"

'నిబంధనల మేరకు పని' ఉద్యమాన్ని తీవ్రతరం చేయగలమని శ్రీ జ్ఞానయ్య హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23—

ఉద్యోగులపై ప్రతీకార చర్యలను ప్రభుత్వం నిలుపుచేయని పక్షంలో "నిబంధనల మేరకే పని' ఉద్యమాన్ని తీవ్రతరం చేయవలసి రాగలదని తంతి, తపాలా ఉద్యోగుల జాతీయసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ డి జ్ఞానయ్య నేడు హెచ్చరించారు

శ్రీ జ్ఞానయ్యను విన్న సాయంత్రం బెయిల్‌పై విడుదల చేయడం జరిగింది వివిధ శాఖలలో మామూలు పరిస్థితి పునరుద్ధరింపబడాలని ఉద్యోగులు అభిలషిస్తున్నట్టు శ్రీ జ్ఞానయ్య చెప్పారు. అయితే సామూహికంగా ఉద్యోగుల సస్పెన్షన్, బర్తరఫ్‌ల వల్ల ఉద్యోగులు నిబంధనల మేరకు పని" ఉద్యమాన్ని ఆరంభించవలసి వచ్చినట్టు ఆయన వివరించారు.

అంతా మామూలు పరిస్థితి పుండాలని ప్రభుత్వం కోరుతున్న పక్షంలో ఉద్యోగులలో సంప్రతింపులు జరపాలని అన్నారు.

19 వ తేదీన సమ్మె విజయవంతం కావడంవల్ల ఉద్యోగులస్థితి బలపడిందని శ్రీ జ్ఞానయ్య అన్నారు.

ఉద్యోగులు సహకరిస్తున్నప్పటికీ, ప్రభుత్వం దృఢవైఖరితో వ్యవహరించడం ఎవరికీ ప్రయోజనకారికాబోదని శ్రీజ్ఞానయ్య స్పష్టం చేశారు.

ఇంద్రప్రస్థ భవన్‌లో సి.పి.డబ్ల్యు.డి. ఉద్యోగుల గైర్‌హాజరు

ఇంద్రప్రస్థ భవన్‌లో గురువారంనాడు పోలీసులు జరిపిన అత్యాచారాల విషయమై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ ఉద్యోగులు నేడు కూడా డ్యూటీలకు హాజరు కాలేదు.

ఉద్యోగుల కోర్కెకు మద్దతుగా అఖిలభారత వలంటీర్స్ ప్రంట్‌కు చెందిన నలుగురు వలంటీర్లు నేటి ఉదయం ఇంద్రప్రస్థ భవన్ ఎదుట "ధరణా" ప్రారంభించారు.

మధ్యప్రదేశ్‌లో పోస్టల్ ఉద్యోగులచే 'పనినెమ్మది' ఉద్యమం

భోపాల్, సెప్టెంబర్ 23—మధ్యప్రదేశ్‌లోని మూడు ప్రధాన పట్టణాలగు భోపాల్, ఇందోర్, జబల్పూర్‌లలోని అన్ని పోస్టాఫీసులలోను మనిఆర్డర్లు, ఇన్‌స్యూర్డ్ వి.పి పార్సిళ్ళు స్వీకరించడాన్ని నిలిపివేస్తున్నట్టు మధ్యప్రదేశ్ సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ విన్నర్హాత్రి ప్రకటించారు.

ఎంతకాలంవరకు వీటిని నిలుపుచేయడం జరగగలదో ఆ ప్రకటనలో వివరించలేదు అయితే, అవకాశం ఏర్పడగానే పోస్టల్ కార్యకలాపాలు తిరిగి మామూలుగా జరగగలవని ప్రకటించారు.

రాష్ట్రంలోని తంతి, తపాలా సిబ్బందిలో ఒక వర్గంవారు "పని నెమ్మది" ఉద్యమాన్ని ప్రారంభించిన దృష్ట్యా ఇట్టి చర్య గైకొనవలసి వచ్చినట్టు పోస్టుమాస్టర్ జనరల్ తెలియజేశారు.

శ్రీ నందాచే గీతారంగం ప్రారంభోత్సవం

కంచి కామకోటి స్వామి ఆశీస్సందేశం

కురుక్షేత్రం, సెప్టెంబరు 23— కురుక్షేత్రానికి సమీపంలో వున్న గీతారంగాన్ని శ్రీ గుల్జారీ లాల్ నందా విన్న ప్రారంభించడంతో భగవద్గీతా ధర్మ ప్రచారణోద్యమంలో ముఖ్యమయిన ముందడుగు వేయడం జరిగింది.

జగద్గురు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతుల ఆశీస్సులతో ఈ ప్రారంభోత్సవం జరిగింది.

గీతా ప్రవచనాలు గీతారంగం కేంద్రంగా ప్రపంచం నలుదిశల విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలద్వారా జరుగగలదని శ్రీ స్వామి ఆశీస్సందేశం పంపించారు.

భగవద్గీతలో విశిష్టమైన కర్మ, భక్తి, జ్ఞానయోగాల గురించి శ్రీ నందా ప్రస్తావిస్తూ నేటి కాలపు అవగాహనలతో గీతా ధర్మాలను అనుష్ఠించవలసిన ఆవశ్యకత గురించి ఉద్గరించారు.

శ్రీ జగద్గురువులు తమ పవిత్రత్వంతో బాటు పవిత్ర ధార్మికజీవనం, సేవతో వివిధ రంగాలలో చేస్తున్న నిర్మాణాత్మక కృషిని వేనోళ్ళ పొగిడారు.

అర్జునుని సవ్యాసవ్యాలు, క్రియా నిష్క్రియాత్వాలు మున్నగు పెక్కు సందేహాలను వివృత్తి చేసిన పవిత్రక్షేత్రం ఈ కురుక్షేత్రం. రెండు సంవత్సరాల క్రితం శ్రీ జగద్గురువులు జ్యోతిసాగర్‌లో కురుక్షేత్రం ప్రాముఖ్యతను పునఃప్రతిష్ఠించేందుకు సంకేతంగా అజరామరమైన అశ్వత్థవృక్షం క్రింద శ్రీ మద్భగవద్గీతా భాష్యోపదేశాలు, గీతోపదేశ చిత్రాలుగల పాలరాతి చెక్కడాలను ప్రతిష్ఠించారు.

గీతారంగాన్ని ప్రారంభించడం శ్రీ స్వామి ఉద్యమించిన ప్రయత్నాన్ని మరింత ముందుకు తీసుకొని పోవడమేనని శ్రీ నందా అన్నారు.

ఉస్మానియా స్వర్ణోత్సవాలు

ఏర్పాట్లుకు తుదిరూపం పూర్తికావస్తున్నట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23—ఉస్మానియా విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాలకు తుదిరూపం పూర్తికావస్తున్నది.

ఉత్సవాలు అక్టోబరు అయిదున రాష్ట్రపతి ప్రారంభోత్సవంతో ప్రారంభమవుతాయి.

డాక్టర్ జాకిర్ హుసేన్ ఇక్కడకు అక్టోబరు నాలుగున ఢిల్లీ నుంచి వస్తారు.

ఉత్సవాలను ప్రారంభించిన వెంటనే ప్రత్యేక స్మారకసభ జరుగుతుంది. అందులో ప్రముఖులకు గౌరవ డిగ్రీలు ప్రదానం చేస్తారు. ఈ ఉత్సవాలకు అయిదువేల మందికిపైగా హాజరవుతారు. అక్టోబరు నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

అక్టోబరు ఆరు ఉదయం రెండు గంటలకు ఎన్. సి. సి. బ్యాండ్లతో కవాతు జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి వందనం స్వీకరిస్తారు.



ఆల్ వర్ల్డ్ ట్రాన్సిస్టరుదారాలే రేడియో వాయిదాల పద్ధతిపైన నెలకు రు. 10లు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వర్ల్డ్ వాయిస్ పోర్టబుల్ (3 బ్యాండ్లు) లభించును. రూ. 320 ప్రతి గ్రామమునకు. పట్టణమునకు తీసుకుపోవచ్చును. ఈ రోజే వ్రాయండి.

ALL WORLD AGENCY,
Kaiyanpura, DELHI-6.

హిందూస్థాన్ J6 ఉన్నవారినే అడగండి

J6 ఇప్పుడు బాడుగ కొనుగోలు పద్ధతిని వెంటనే రూ॥ 10,000/-లు చెల్లిస్తే చాలు మీకు లభిస్తోంది. మిగతా సొమ్ము రూ॥ 1500/- చొ॥ 29 సులభవాయిదాల్లో చెల్లించండి. మీకు సమీపంలోవున్న హిందూస్థాన్ డీలర్‌ద్వారా హిందూస్థాన్ మోటార్ కార్పొరేషన్ లి. తో సంప్రతించండి.

- శక్తివంతమైన క్రొత్త వెర్వర్డ్ డీసెల్ ఇంజిన్ 6420 మం సెం. (330 మ.అం॥) కావున 112 హా.వ. (SAE)ని ఇవ్వగలదు.
- భారీముందు ఎక్సిల్ 3728 కి.గ్రా. (8200 పౌ) వెనక ఎక్సిల్ 8182 కి.గ్రా. (1800 పౌ॥)
- గాలి ఒత్తిడితో పనిచేసే సురక్షితమైన వెర్వో ఎసిస్టెడ్ బ్రేకులు
- జి.వి.డబ్ల్యు. 11,000 కి.గ్రా. (24250 పౌ॥); డబ్ల్యు. బి. 3.94 మీ (155″), 4.24 మీ (167″) మరియు 4.55 మీ. (179″)

ఫుల్ ఫార్వర్డ్ కంట్రోల్ మోడల్స్‌కూడా లభిస్తున్నాయి

- అమ్మకానికి ప్రతినిధులు, ఇంజనీర్లు అన్ని రాష్ట్రాలలో ఉన్నారు



KODAIKANAL MOTOR UNION (PRIVATE) LTD
(Registered Office: Ammayanayakanur)
14, WORKSHOP ROAD, MATHURAI.
Telephone: 3355 PBX, 3356 7 Lines

Ref. No. KMU/68/69 — 2378 — Date 26th June '68

జోనల్ మేనేజర్‌గారికి,
మెసర్స్ హిందూస్థాన్ మోటార్స్ లి.,
దక్షిణ విభాగం
మదరాస్-17

ఆర్యా,

న్యూ హిందూస్థాన్ J6 (ఇం. నెం. SJ6-266434 & ఛా. నెం. J6MZ5HM 217450-మెసర్స్ యన్. జి. జయరాజ్ నాడార్ & సన్స్, మధురై-అద్భుతంగా పని చేస్తోంది. మీరు క్రొత్తగా ప్రవేశపెట్టిన హిందూస్థాన్ J6 ఛాసిస్‌ను మీ మధురై డీలర్లు మెసర్స్ యన్.జి. జయరాజ్ నాడార్ & సన్స్ నుండి 28.3.68 న కొన్నామని చెప్పటకు మిక్కిలి సంతోషిస్తున్నాం. ఇప్పుడు అది గ్రామ ప్రాంతంలో మధుర-కొడైకెనాల్ కనుమ మార్గంలో బస్సుగా వెళ్తోంది. రానూపోనూ రోజుకు సుమారు 150 మైళ్లు వెళ్తుంది. 1.4.68 నుండి అది రోడ్డుమీద తిరుగుతున్నా, నేటివరకూ ఇంజిన్ సరిగా పనిచేయలేదనీ, దారిలో ఆగిపోయిందనిగానీ ఫిర్యాదులేమీ రాలేదు.

మాకు నచ్చినట్లు అది ఎంతో తృప్తికరంగా పనిచేస్తోంది. అంతేకాదు దానికయ్యే ఖర్చుకూడా చాలా తక్కువే. అనగా హిందూస్థాన్ J6 కయ్యే ఫ్యూయల్ ఖర్చు పికప్ మొ॥ ఖర్చులు అనలు లేవనే చెప్పవచ్చును.

మేము మరో 6 హిందూస్థాన్ J6 ఛాసిస్‌లను కొన్నాం. వాటి ఆకారం తీర్చిదిద్దినట్లుంది. పిర్యాదుకు అవకాశమేలేదు. కాబట్టి ఇలాంటి ఛాసిస్‌లను మరో 15, యీ సంవత్సరం కొనడానికి నిశ్చయించుకున్నాం.

ఇంకోరకం, బస్సులు, ట్రక్కులు వున్న యజమాన్లకు హిందూస్థాన్ J6 ఛాసిస్‌లనే కొనుక్కోవల్సిందని మా సలహా.

ఇవే మా హృదయపూర్వక వందనములు

ఇట్లు మీ విశ్వాసపాత్రులు
కొడైకెనాల్ మోటార్ యూనియన్ ప్రై. లి. తరపున
రవాణా విభాగం

సైల్ సింగ్
కే/ఆ. అమర్‌నాథ్ పేర్
కోకో మార్టిన్ లేబొరెటరీ
290, జి. టి. రోడ్,
ఘజియాబాద్

మేనేజింగ్ డైరెక్టర్‌గారికి,
ఓ ఢిల్లీ ఆటోమోబైల్స్ ప్రై. లి.,
315-A, ఆసఫ్ ఆలీ రోడ్,
క్రొత్త ఢిల్లీ.

ఆర్యా,

విషయం: హిందూస్థాన్ J6-167 ఛాసిస్ బేరింగ్ ఇంజిన్
నెం॥ 5J6-26657 ఛాసిస్ నెం॥ J6MZ-5-HM-217495

ఈ క్రొత్త హిందూస్థాన్ J6 ట్రక్కు నెం॥ DLL 3417 యజమానినని చెప్పుకొనుటకు నేను ఎంతో గర్విస్తున్నాను. అది ఎలాంటి చిక్కులూ, ఇబ్బందీ లేకుండా పని చేస్తోందని తెలుపుట నా విద్యుక్త ధర్మం. ఢిల్లీనుండి ఇతర రాష్ట్రాలకు అన్ని రకాల సరుకులను చేరవేయుటకు యీ ట్రక్కును వాడుతున్నాను. రోడ్లు అధ్వాన్నంగా వుంది. ప్రయాణం కష్టమైనప్పటికీ అప్పుడే 20,000 కి.మీ. పైగా వెళ్లింది. ఇంతదూరం వెళ్లినా మీరు తెల్పినట్లు మామూలు సర్వీసింగు తప్ప మరేమీ అవసరమవలేదు. ఇప్పటికి మార్కెట్‌లోకి వచ్చిన వాటిలోకల్లా నక్కుళాంటి ఛాసిస్, శక్తివంతమైన డీసెల్ ఇంజిన్ తిరుగులేని జంటని నేను నొక్కి చెప్పగలను. రవాణా పరిశ్రమలో వున్నవారికి పెన్నిధి. ఇలాంటి దానికోసమే ఎదురుచూస్తున్నారు.

ఇంతపేరు ప్రఖ్యాతులు గడించిన ఉత్పత్తిదార్లు మెసర్స్ హిందూస్థాన్ మోటార్స్ లి. వారికి, మీకు ఇవే నా శుభాకాంక్షలు. రవాణా పరిశ్రమలో వున్న నా సాటి సోదరులకు యీ ట్రక్కునే కొనుక్కోమని మనస్ఫూర్తిగా సలహా ఇస్తున్నాను.

ఇట్లు
మీ విశ్వాసపాత్రులు,
(సైల్ సింగ్)

తేదీ: 7.6.68

HM హిందూస్థాన్ మోటార్స్ లిమిటెడ్, కలకత్తా.

ASP/HM 14/68

డీలర్లు

మద్రాసు: థిన్‌రాజ్ మోటార్స్ ప్రై. లిమిటెడ్, మద్రాసు—స్టేన్స్ మోటార్స్ (సౌత్ ఇండియా) లిమిటెడ్, కోయంబత్తూరు—కాశీ అండ్ సేతు, కుంభకోణం—ఏఆర్. ఏ. షేన్‌బగనాడార్ అండ్ పి. వి. పి. వాలసుబ్రహ్మణ్య నాడార్, మధురై—ఎన్. జి. జయరాజ్ నాడార్ అండ్ సన్స్, మధురై, ఏఆర్. ఏ. షేన్‌బగనాడార్ & పి. వి. పి. వాలసుబ్రహ్మణ్య నాడార్ అండ్ కం, పాళయంకోట—ఎన్. జి. జయరాజ్ నాడార్ & సన్స్, పాళయంకోట—ఏఆర్. ఏ. షేన్‌బగనాడార్ & పి.వి.పి. వాలసుబ్రహ్మణ్యనాడార్, సేలం—ఆంధ్రప్రదేశ్: ఆటో ఫిన్ లిమిటెడ్, సికింద్రాబాద్—ఎస్.ఎం. అబ్దుల్‌హక్ సాహెబ్ అండ్ బ్రదర్స్, విజయవాడ—శ్రీ కృష్ణా మోటార్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్, విజయనగరం—కేరళ: మారికర్ (మోటార్స్) లిమిటెడ్, త్రివేంద్రం—మైసూరు: ఇండియా గరాజ్, బెంగుళూరు—రాజ్ అండ్ రాజ్, మంగుళూరు—పాండిచేరి: ఎం. ఎ. హసన్ కె, మారికర్, కారికల్,

సబ్ డీలర్లు:

ఆంధ్రప్రదేశ్: శ్రీనివాస ఆటోమొబైల్స్, భీమవరం—సర్వారాయ ఏజన్సీస్, రాజమండ్రి—మైసూరు: వాసుదేవ ఆటోమొబైల్ ఏజన్సీస్, బళ్ళారి—రాజా సర్వీస్ స్టేషన్, చిక్కమగలూర్—ఏ. ఎస్. కామత్ మెర్కారా—ప్రకాష్ సర్వీస్, మైసూరు—విజయ సర్వీస్ స్టేషన్, షిమోగా.

వంతెన కూలి అరుగురి మృతి

యుగోస్లావియాలో దుస్సంఘటన

టిటోగ్రాడ్, యుగోస్లావియా, సెప్టెంబర్ 23— టిటోగ్రాడ్‌లోని పాత-కొత్త పట్టణాలను కలిపే వంతెన నేడు కూలిపోవడం మూలంగా కనీసం అరుగురు మరణించారు మరి 21 మంది గాయపడ్డారు.

గాయపడిన వారిలో ఎక్కువమంది పరిస్థితి చాలాప్రమాదంగా వున్నందున మృతుల సంఖ్య పెరగవచ్చు నమనుకుంటున్నారు.

మరికొందరిలోనది అనేక మంది ప్రజలు మునిగిపోయినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. నదిపై 20 మీటర్ల ఎత్తున వంతెన ఉన్నది.

నిరాహార దీక్ష విరమణకు శ్రీ జోషీ షరతు

ప్రతీకార చర్యలను విరమించాలని విజ్ఞప్తి

పూనా, సెప్టెంబర్ 22—"ఉద్యోగులపై ప్రతీకార తర్యలను వ్యక్తి చెప్పినవక్షంలో" కాను నిరాహార దీక్షను విరమింతగలనని శ్రీ ఎస్. ఎం. జోషి నేడు కేంద్ర హోమ్ మంత్రి శ్రీ చావన్‌కు తెలియజేశారు.

శ్రీ చావన్ నేడు శ్రీ జోషీతో ఒక్కసారి మాట్లాడారు.

"క్రాంతిదళ్ ఇతర పార్టీలతో కలియబోదు"

బీహార్ మధ్యంతరం ఎన్నికలలో తమ వైఖరిపై శ్రీ మహామాయ ప్రసాద్ ప్రకటన

పాట్నా, సెప్టెంబరు 23—

బీహార్‌లో జరగనున్న మధ్యంతరం ఎన్నికలలో భారతీయ క్రాంతిదళ్ ఇతర పార్టీలతో ఎట్టి పొత్తు లేకుండా పోటీ చేస్తుంది.

భారతీయ క్రాంతిదళ్ పార్టీ రెండు రోజుల రాష్ట్ర మహాసభ ముగిసిన సందర్భంగా విన్న ఏర్పాటైన ఒక పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ పార్టీ చైర్మన్ శ్రీ మహామాయాప్రసాద్‌సిన్హా ఈ విధ్వయాన్ని ప్రకటించారు.

కమ్యూనిస్టులతో ఎట్టి సంబంధాలు పెట్టుకొనని పక్షంలో మాత్రమే పి.ఎస్.పి., లోకతాంత్రిక్ కాంగ్రెసుదళ్ వంటి పార్టీలతో తమ పార్టీ ఎన్నికల పొత్తు ఏర్పరచుకొనగలదని శ్రీ ఎస్.పి. సిన్హా స్పష్టం చేశారు.

గురువారం పమ్మె సందర్భగా కేంద్ర ప్రభుత్వోద్యోగులపై పోలీసులు జరిపిన అత్యాచారాలను ఖండిస్తూ అంతకు ముందుగా సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి ఏర్పడటం ప్రమాదమున్నట్టు ఈ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. రైతులకు నీటి సరఫరా సౌకర్యాలను సమకూర్చడానికి వెంటనే తగుచర్యలు గైకొనాలని సమావేశం కోరింది.

అంతర్రాష్ట్ర గజదొంగ అరెస్టు

హైదరాబాద్‌లో చౌకీదార్ పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 23 — దేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లతో తిరుగుతున్న అంతర్రాష్ట్ర గజదొంగ మహమ్మద్ షేక్ ఇబ్రహీంను గత రాత్రి పోలీసులు ఇక్కడ అరెస్టు చేశారు.

ప్రైవేటు వ్యక్తి ఒకరు అతనిని పట్టుకున్నాడు.

హిమాయత్‌నగర్ ప్రాంతంలోని ఒక ఇంట్లో ఇబ్రహీం ప్రవేశిస్తూ ఉండగా చౌకీదారు గుర్తించడంతో ఇద్దరి మధ్య పోరాటం జరిగింది. చౌకీదార్‌ను కొట్టి తప్పించుకొని పారిపోతూ వుండగా మరి ఒక చౌకీదారు అతనిని తారసిల్లడంతో, అతనితో కూడా పోరాటం జరిగింది. ఈలోగా పోలీసులు అక్కడకు వచ్చారు. అనేక గాయాలు తగలడంతో స్పృహతప్పిన అతనిని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు. తరువాత అతనికి స్పృహ వచ్చింది.

రష్యన్ రోదసీ నౌక "జాండ్ 5"

సురక్షితంగా తిరిగి భూమిపై దించివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23

పూరీ - హైదరాబాద్ ఫాస్ట్ ప్యాసింజరు రైళ్ళను వచ్చే అక్టోబరు నెల ఒకటవ తేదీ నుంచి వయా విజయనాడ, గుడివాడ, భీమవరంటౌన్, నిడదవోలు మార్గంలో నడపబోతున్నారు.

ఇందుమూలంగా దెల్టా ప్రాంత ప్రజలకు రాష్ట్ర రాజధానితో ప్రత్యక్ష సర్వీసు ఏర్పడడమే కాకుండా, పూరీతోకూడా ప్రత్యక్ష సర్వీసు ఏర్పడుతుంది.

దక్షిణ కేంద్ర రైల్వేవారు నేడు విడుదల చేసిన నూతన టైమ్‌టేబుల్‌లోని ముఖ్య విశేషాలలో యిది ఒకటి.

ఆ రైళ్ళు కొత్తమార్గంలో తొమ్మిది స్టేషన్లలోమాత్రం ఆగుతాయి. ఉప్పులూరు, ఇందుపల్లి, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరంటౌన్, ఆరవల్లి, ఆత్తిలి, తణుకు స్టేషన్లలో ఆ రైళ్ళు ఆగుతాయి.

ఆంధ్రనగరాల ప్రజల కోర్కెలను తీర్చడానికిగాను మద్రాసు - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నడక వేగాన్ని ప్రస్తుతకాలం కంటే పెంచారు. హైదరాబాద్ నుంచి వచ్చే రైలు మద్రాసు 13.05 గంటలకు చేరుతుంది. మద్రాసు నుంచి బయలుదేరిన రైలు 7.30 గంటలకు సికింద్రాబాద్‌కు 8.50 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

విజయవాడ-వాల్తేరు ప్యాసింజరు రైలు, మద్రాసు-కాజీపేట ఎక్స్‌ప్రెస్ రైళ్ళ వేగాన్ని కూడా పెంచారు. నరసాపూర్-తుని ప్యాసింజరు బండి వేగాన్ని కూడా పెంచారు.

మద్రాసు-హౌరా ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు ప్రయాణీకుల రద్దీని తగ్గించడానికి అదనంగా మూడవ తరగతి బోగీని తగిలిస్తారు.

మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు మద్రాసు-కాజీపేటల మధ్య అదనంగా మూడవ తరగతి బోగీని తగిలిస్తారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ గౌరవ బిరుదు

రాష్ట్రపతి ముఖ్యమంత్రి నిరాకరణ

హైదరాబాద్, సెప్టెంబరు 23—ఉస్మానియా విశ్వవిద్యాలయం యిస్తానన్న గౌరవ పట్టాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిరాకరించారు.

వచ్చేవారం చివరలో ఇక్కడ జరిగే విశ్వవిద్యాలయ సర్వోత్సవాల సందర్భంలో ముఖ్యమంత్రికి గౌరవ పట్టా యివ్వాలని విశ్వవిద్యాలయ సిండికేట్ నిర్ణయించింది.

క్లామ నివారణ పనులకు 50 కోట్లు

రాష్ట్ర మితవాద కమ్యూనిస్టుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23— రాష్ట్రంలో ఉమ నివారణ కార్యక్రమాలకు 50 కోట్ల రూపాయలు అదనపు చేయాలని రాష్ట్ర మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం సూచించింది.

ఆ పథకాలను గురించి సలహా యివ్వడానికి అఖిల పక్ష ఉమ నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కూడా ఆ కార్యవర్గం సూచించింది.

ప్రధాని బ్రెజిల్ రాజధానికి రాక

రియోడిజనిరో (బ్రెజిల్), సెప్టెంబరు 23- ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి భారతీయ కాలమానం ప్రకారం నేటి సాయంత్రం 6.05 గంటలకు ఇక్కడకు వచ్చారు.

ఆమె బ్రెజిల్‌లో నాలుగు రోజులపాటు అధికార పర్యటన జరుపుతారు. ఆమెకు బ్రెజిల్ విదేశాంగ శాఖ మంత్రి జోసె మారాలాల్‌ఏందో స్వాగతం చెప్పారు.

మోతీలాల్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులచే ప్రిన్సిపాల్ ఘెరావ్

అలహాబాద్, సెప్టెంబరు 23—మోతీలాల్ నెహ్రూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మూడు వందల మంది తమ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్‌లాల్‌ను ఆయన ఇంట్లో అయిదుగంటలపేపు ఘెరావ్ చేశారు.

పెక్కు ఇతర అభ్యర్థనలతోబాటు కాలేజీలో విద్యార్థి సంఘం ఏర్పరచవలసిందిగా వీరు అభ్యర్థించారు.

బొంబాయిలో బస్సు ప్రమాదం

ముగురు మృతి: యిద్దరికి గాయాలు

బొంబాయి, సెప్టెంబరు 23— కేంద్ర బొంబాయిలో నేడు జరిగిన బస్సు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు మరి యిద్దరు గాయపడ్డారు

వీటీ ట్రాన్స్‌పోర్టు బస్ ఒకటి వేటి ఉదయం కొలిబాబపైకి ఎక్కి పోవడంతో ఈ ప్రమాదం జరిగింది. కేంద్ర బొంబాయిలోని హాజిఅలీ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.

ఇద్దరు అక్కడి కక్కడే చనిపోయారని, ఒకరు ఆస్పత్రిలో చనిపోయారని పోలీసులు తెలియజేశారు

గాయపడి ఆస్పత్రిలో చేర్చబడినవారు ప్రమాదం నుంచి తప్పించుకున్నారని కూడా పోలీసులు తెలియజేశారు

బస్సు డ్రైవరును అరెస్టు చేశారు.

ఖనిజాల అన్వేషణకు విమాన సర్వే

ఫ్రాన్స్‌తో సంప్రతింపులు

మద్రాసు, సెప్టెంబరు 23— ఇండియాలోని కొన్ని ప్రాంతాలలో ఫ్రాన్సు సహాయంతో ఖనిజ సంపదను విమానాలనుంచి సర్వే జరపడానికి సంప్రతింపులు జరుగుతున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ పథకం క్రింద మైసూరు, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో 85 నుంచి 90 వేల కిలోమీటర్ల ప్రాంతాలు సర్వే జరుగుతుందని భావించబడుతున్నది. ఈ ప్రాంతం కొన్ని ఖనిజాలకు అతిజనకంగా వున్నాయి

ఈలోపుగా రష్యా సహాయంతో దండకారణ్యం, శింభక్ పూర్, లోలాంగిర్ ప్రాంతాలలోగల లక్ష 38 వేల కిలోమీటర్ల ప్రాంతాన్ని విమానాలనుంచి సర్వే జరపడానికి ఒక సాంకేతిక సంస్థ నివేదిక, ఫ్రాయిదా ఒప్పందం రష్యన్ అధికారులనుంచి కేంద్రానికి వచ్చినట్టు. వీటిని భూగర్భ పరిశోధన సంస్థ డైరెక్టర్ జనరల్‌తో సమాలోచించి పరిశీలించినట్టు తెలుస్తున్నది.

ఈ అంగీకారం త్వరలోనే ఖరారవచ్చు.

అమెరికా సహాయంతో "ఆపరేషన్ హార్డ్ రాక్" కార్యక్రమం ఇటీవలే పూర్తి అయింది. ఆ సర్వే ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, బీహార్, బెంగాల్‌లోని లక్ష 20 వేల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో మూల ఖనిజాలను కనుగొనేందుకు జరిగింది.

ఈ సర్వే ఫలితాలు తయారుచేయబడినాయి. విపేదిక సిద్ధంగా వున్నది. నివేదిక వివరాలు త్వరలో వెల్లడి అవుతాయి.

హిమాలయ ప్రాంతాలలో ఖనిజాల పరిశోధనకు భారత భూగర్భ పరిశోధన శాఖ ఒక పథకాన్ని తయారుచేసింది.

తగినంత నిధులు వుంటే ఈ పథకాన్ని నాల్గవ ప్రణాళికలో చేర్చుతారు.

మాస్కోకు చెక్ ప్రతినిధివర్గం పయనం త్వరలో

ప్రాగ్, సెప్టెంబర్ 23— వార్సా సంధి రాజ్యాల సేనల ఉపసంహరణ కొంది రోజులలోనే ప్రారంభం కానుందన్న ఆశ్చర్యకరమైన ప్రకటన జరిగిన విదవ ఈ వారంలోనే చెకోస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గం మాస్కో వెళ్ళగలదని తెలుస్తున్నది.

కిందటి శనివారంనాడు ఓస్ట్రావా కమ్యూనిస్టు సమావేశంలో చెక్ ప్రధాని శ్రీ స్మెర్కిక్ మాట్లాడుతూ ఆక్రమణ రాజ్యాల సేనలు వైదొలగగలవని ప్రకటించడాన్ని బట్టి క్రెమ్లిన్, ప్రాగ్‌ల మధ్య చర్చలు కొద్ది వారాలలో జరగగలవని తెలుస్తున్నది.

పార్టీ నాయకుడు అలెగ్జాండర్ డ్యూబ్ చెక్ చెకోస్లొవాకియా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించగలరని భావిస్తున్నారు.

రెండు కొలంబియా విమానాలు క్యూబాలో దింపివేత

వాటి విడుదలకు స్విస్ ఎంబసీ ప్రయత్నాలు

హవానా, సెప్టెంబర్ 23— మొత్తం 136 మంది ప్రయాణీకులతో వెడుతున్న రెండు కొలంబియన్ ఎయిర్‌లైన్స్ విమానాలను క్యూబన్ విమానాలు ఆకాశంలో 20 నిమిషాలపేపు వెంటాడి, చివరకు క్యూబాలో బలవంతంగా దించివేశాయి.

ఈ రెండు విమానాలు ఏవియంకా ఎయిర్‌లైన్స్ సంస్థకు చెందినవని రెండింటిలో ఒకదానిని హవానాకు తూర్పుదిశగా ఆరువందల కిలోమీటర్ల దూరంలో వున్న కామాగీ వద్దకు, రెండవ దానిని రాజధానికి 800 కిలోమీటర్ల దూరంలో వున్న శాంటియాగోడీక్యూబా వద్దను సురక్షితంగా దించివేసినట్టు అధికార వర్గాలవారు తెలియజేశారు.

రెండు విమానాలను, వాటిలోని ప్రయాణీకులను వెంటనే విడుదల చేయించడానికి క్యూబన్ ప్రభుత్వంతో సంప్రతిస్తున్నట్టు స్విస్ ఎంబసీ ప్రకటించింది.

అనేక సంవత్సరాల క్రితం కొలంబియా క్యూబాతో దౌత్యసంబంధాలను రద్దుచేసుకొన్నందున. అప్పటి నుంచి కొలంబియా వ్యవహారాలను స్విస్ ఎంబసీ చూస్తున్నది.

ఒక సహకార సంఘం అధ్యక్షునికి విదుల అపహరణ నేరంపై ఒక సంవత్సరం కఠిన జైలు శిక్షను విధించినట్టు వెల్లూరు వార్త.

కొన్ని మార్పులతో ఆహార మండలాలు

కొనసాగించాలని ముఖ్యమంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23—

కొన్ని మార్పులతో ప్రస్తుతం వున్న ఆహార మండలాలను కొనసాగించాలని ముఖ్యమంత్రులు నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

రాజస్థాన్‌లో పంటలు పూర్తిగా నష్టం

ముఖ్యమంత్రి వెల్లడి

జైపూర్, సెప్టెంబర్ 22— సాగు భూములలో మినహా రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో దాదాపు పంటలు మొత్తం పోయినట్టేనని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేడిక్కడ వర్తకావిలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

శాసన1951సంవత్సరంనుంచి మంత్రిగా ఉంటున్నానని, ఇటువంటి పరిస్థితి ఎన్నడూ ఎదుర్కొలేదని ఆయన తెలియజేశారు.

పంటల పరిస్థితి

సంతృప్తికరంగా వున్నట్టు కేంద్రమంత్రి వివరణ

పాట్నా సెప్టెంబరు 22 — ఈ సంవత్సరం మొత్తం దేశంలో పంటల పరిస్థితి సంతృప్తి కరంగా వున్నదని, వ్యవసాయ వస్తువులధరలు పెరగడానికిఆస్కారంలేదని కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు వెల్లడించారు.

దక్షిణాది రాష్ట్రాలలో కూడా చెబుతున్నంత తీవ్రంగా పంటలు దెబ్బతినలేదని ఆయన అన్నారు.

వచ్చే 15 రోజులలో వర్షాలు పడిన పక్షంలో ఉత్తరాది రాష్ట్రాలలో పంటలు కడదిన సంవత్సరం కంటె హెచ్చుగా పండవచ్చునని ఆయన అన్నారు.

ధరలను అదుపులో వుంచడం జరగగలదని ఆయన అన్నారు. మొత్తంమీద కడదిన సంవత్సరం కంటె ఈ సంవత్సరం పంటల పరిస్థితి మెరుగుపడగలదని తమ శాఖ అంచనా వేసినట్టు తెలిపారు.

సైనిక కమాండర్ల సమావేశం

సెప్టెంబరు 24 న ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22 —భారతీయ సైన్యంలోని వాయవ విభాగాల సైనిక కమాండర్ల ద్వైవార్షిక సమావేశం సెప్టెంబరు 24 వ తేదీన ఇక్కడ జరుగుతుంది.

ఆ పథకు ప్రధాన సైనికాధికారి జనరల్ పి. పి. కుమారమంగళం అధ్యక్షత వహిస్తారు. ఆ సమావేశం అయిదు రోజులపాటు జరుగుతుంది.

కేరళలో 1441 మంది ఉద్యోగులకు ఉద్వాసన

త్రివేంద్రం, సెప్టెంబర్ 22— కేరళ రాష్ట్రం, తమిళనాడు సర్కారులో పనిచేస్తున్న 1,441 మంది తాత్కాలిక ఉద్యోగులను పనుల నుంచి తొలగిస్తూ నోటీసులు జారీ చేసినట్టు నేడు వెల్లడియింది.

మొన్న సమ్మెలో పాల్గొన్నకారణంగా ఈ చర్య గైకొన్నారు.

సెప్టెంబరు 19 నుంచి అరవంకాయలోని రక్షణశాఖకు చెందిన అయిదువేల మంది కార్మికులు పనిచేస్తున్న కార్డైయిట్ కర్మాగారం మూసివేయబడినట్టు కోయంబత్తూర్ వార్త.

లాటిన్ అమెరికాలో ప్రధాని పర్యటన

—బ్రెజిల్ స్వాగత సన్నాహాలు

రియో డి జనిరో, సెప్టెంబర్ 22—

భారత ప్రధాని రాకకోసం బ్రెజిల్ ప్రజలు ఎదురు చూస్తున్నారు. దక్షిణ అమెరికాలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి మూడువారాల పర్యటన సందర్భంలో రేపు ఇక్కడకు వస్తున్నారు. ఇక్కడ నుంచే ఆమె పర్యటన ప్రారంభమౌతుంది.

ప్రజల ఉత్సాహం నేటి బ్రెజిలియన్ పత్రికలలో వెల్లడైంది. పత్రికలన్నీ నేడు ప్రధానికి స్వాగతం చెబుతూ సంపాదకీయాలు వ్రాశాయి. ప్రత్యేక వ్యాసాలు ప్రకటించాయి. చిత్రాలను ప్రచురించాయి.

వారపత్రిక మాంచెట్ పద్దెనిమిది పేజీలతో భారత దేశంపై ప్రత్యేక సంచిక ప్రచురించింది. మరొక వార్తాపత్రిక "ఇందిర సోమవారంనాడు వస్తారు" అని పతాకశీర్షిక పెట్టింది.

ఉభయ దేశాలకు సమానంగా వున్న సమస్యలనుగురించి వ్యాసాలలో ప్రముఖంగా వ్రాశారు.

ప్రధాని ఇక్కడ నాలుగు రోజులు ఉంటారు. మొదటి రోజునే ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక మార్పిడి ఒప్పందంపై శ్రీమతి గాంధి, బ్రెజిల్ విదేశాంగ మంత్రి సంతకాలు చేస్తారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగించే విషయంలో ఉభయ దేశాలు సహకరించుకునే ఒప్పందాన్ని విపులంగా తయారు చేస్తున్నారు. కాని, ప్రధాని ఇందిర ఇక్కడ ఉండిగానే సంతకాలు జరగడానికి సిద్ధమౌతుందనే నమ్మకం కలగడం లేదు.

ఉభయ దేశాల మధ్య వాణిజ్యం గురించి కూడా చర్చిస్తారు.

ప్రత్యేక భారత విమానంలో ఆమె ఇక్కడకు వస్తున్నారు. విమానాశ్రయంలో విదేశాంగ మంత్రి ఆమెకు స్వాగతం చెబుతారు.

మొదటి రోజు ఆమె అజ్ఞాతయోధుని సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచుతారు. అదే విధంగా మహాత్మాగాంధీ విగ్రహానికి కూడా ఆమె పుష్పమాలను వేస్తారు.

న్యూయార్క్‌లో భారత ప్రధాని

న్యూయార్క్, సెప్టెంబర్ 22— ప్రధాని శ్రీమతి గాంధి దక్షిణ అమెరికా పర్యటనకు వెడుతూ గత రాత్రి యిక్కడకు వచ్చారు. ఆమె కార్లయిల్ హోటల్‌లో బస చేశారు. సోమవారంనాడు ఆమె రియో డిజనిరో బయలుదేరి వెడతారు.

ఆమె దక్షిణ అమెరికా నుంచి తిరిగి అక్టోబర్ 13వ తేదీన ఇక్కడకు వస్తారని, అ రోజున బిక్యరాజ్యసమితిలో ప్రసంగిస్తారని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ప్రధాని కెనడా పర్యటనవాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22—స్వదేశంలో పనుల వత్తిడి ఉండడం మూలంగా ప్రధాని ఇందిరా గాంధి కెనడా, జపాన్‌లలో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు.

దక్షిణ అమెరికా పర్యటన అనంతరం ఆమె అట్టావా రావలసి ఉంది. ముందుగా నిర్ణయించిన ప్రకారం అటావా రాలేక పోతున్నందుకు విచారం వ్యక్తపరుస్తూ ప్రధాని కెనడా ప్రధానికి లేఖ వ్రాశారు.

రష్యా, ఇండియా ఆర్థిక సంబంధాలు

చర్చించడానికి రెండు ప్రతినిధి వర్గాలు మాస్కో రాక

మాస్కో, సెప్టెంబర్ 22—ఇండియా-రష్యాల మధ్య ఆర్థిక సంబంధాలను గురించి చర్చించేందుకు రెండు భారతీయ ప్రతినిధి వర్గాలు నేడు ఇక్కడకు వచ్చాయి.

ఒక ప్రతినిధి వర్గానికి ప్రొఫెసర్ గాడ్గిల్ నాయకత్వం వహిస్తున్నారు. మరొక ప్రతినిధి వర్గానికి శ్రీ కె. డి. మాలవీయ నాయకత్వం వహిస్తున్నారు.

రుద్రప్రయాగ దుర్ఘటన

తొమ్మిది మృతదేహాలు వెలికి తీసినట్టు వార్త

నందప్రయాగ, సెప్టెంబర్ 22 — వారం రోజుల క్రితం రుద్రప్రయాగవద్ద సంభవించిన దుర్ఘటనలో మరణించినవారిలో తొమ్మిది మృతదేహాలను నేడు వెలికి తీశారు.

కొండచరియ కూలిన పరిణామంగా 30 మంది మరణించి వుంటారని భావిస్తున్నారు.

జమ్మూ సమీపంలో ఘోరమైన బస్సు ప్రమాదం

28 మంది ప్రయాణీకుల మృతి

జమ్మూ, సెప్టెంబర్ 22—

శ్రీనగర్ నుంచి 34 మంది ప్రయాణీకులతో జమ్మూకు వస్తున్న ప్యాసెంజరు బస్సు ఇక్కడకు సుమారు 110 మైళ్ళ దూరంలో జమ్మూ — కాశ్మీర్ రోడ్‌పై వున్న ఖూనీనల్లా వద్ద నాలుగు వందల అడుగుల ఎత్తునుంచి క్రిందకు దొర్లిపోవడంతో 28 మంది చనిపోయారు.

కండక్టరుతో సహా ఆరుగురికి తీవ్ర గాయాలు తగిలాయి.

బస్సు మొత్తం ధ్వంసం అయింది. రక్షక దళం వెంటనే అక్కడకు సంపించబడింది.

డ్రైవరు, కండక్టరుగాక 34 మంది బస్సులో ప్రయాణీకులు ఉన్నారు.

ఇంద్రప్రస్థ భవనం సంఘటనలు

అనధికార సంఘం దర్యాప్తు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22— ఇంద్రప్రస్థ భవనంలో మొన్న 19 వ తేదీన జరిగిన పోలీసు "అత్యాచారాలపై" అనధికార ద్విసభా సంఘం దర్యాప్తు వచ్చే 24 వ తేదీ నుంచి ప్రారంభం కానుంది.

ఈ విషయం కమిటీ కార్యదర్శి శ్రీ ఎ. పి. జైన్ ప్రకటించారు.

"తెలంగాణా హక్కుల రక్షణ దినం"

వరంగల్లు విద్యార్థుల ప్రదర్శనలు

వరంగల్లు, సెప్టెంబర్ 22— వరంగల్లు విద్యార్థుల కార్యాచరణ కమిటీ పిలుపు ననుసరించి ఇక్కడ కళాశాల, ఉన్నత పాఠశాలల, ఇతర విద్యాసంస్థలలోని విద్యార్థులందరూ విన్న తరగతులకు హాజరుకాలేదు. "తెలంగాణా హక్కుల రక్షణ దినం" జరపాలని విద్యార్థుల కార్యాచరణ కమిటీ పిలుపు ఇచ్చింది.

విద్యార్థులు ఊరేగింపులు జరిపి, తరువాత టౌన్ హాలులో బహిరంగ సభ జరిపారు.

సభలో విద్యార్థి నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రసంగించారు.

తెలంగాణాకు హక్కులను వచ్చే పది సంవత్సరాల వరకు పొడిగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వ వాణిజ్యసంస్థ నిర్వహణ

పరిశీలన కమిటీ సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22— ఎగుమతి, దిగుమతి వాణిజ్యం అనుబంధ సంస్థల ద్వారా నిర్వహించే సంస్థగా ప్రభుత్వ వాణిజ్య సంస్థ అభివృద్ధి చెందాలని ప్రభుత్వ వాణిజ్య సంస్థ పరిశీలన కమిటీ తన అభిప్రాయం వెలిబుచ్చింది.

అనుబంధ సంస్థలకు సలహా, అజమాయిషీ, విధాన నిర్ణయం, వనరులు, పీనియర్ ఉద్యోగుల ఏర్పాటు వంటి వాటిని ప్రభుత్వ వాణిజ్య సంస్థ నిర్వహించాలని, అనుబంధ సంస్థల పథకాలను, పని విధానాన్నిగురించిఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వుండాలని కూడా ఆ కమిటీ సూచించింది.

శ్రీ పి. టాండన్ నాయకత్వాన ఉన్న ఆ పరిశీలన కమిటీ తన ప్రాథమిక నివేదికను ఇటీవల ప్రభుత్వానికి సమర్పించింది.

ఎక్కువ సంఖ్యలో స్వతంత్ర సంస్థల ఏర్పాటుకు ఆ కమిటీ తన విముఖతను తెలియజేసింది. అటువంటి సంస్థలను ఏర్పాటు చేస్తే రోజువారీ కార్యక్రమాన్ని అజమాయిషీ చేయడం ప్రభుత్వానికి పెద్ద భారంగా తయారౌతుందని కమిటీ అభిప్రాయపడింది.

వాణిజ్య సంస్థను వ్యాపార సరళిలో నడపాలని, అప్పుడే దేశ ప్రయోజనాలకు అనుగుణంగా అది పనిచేయగలుగుతుందని కూడా కమిటీ అభిప్రాయపడింది.

చిన్నతరహా కాగితపు మిల్లులకు సహాయం

గత రెండేళ్ళలోను బాగా చేసినట్టు కేంద్రమంత్రి వివరణ

బొంబాయి, సెప్టెంబరు 22— కడచిన రెండేళ్ళలోను దేశంలోని చిన్నచిన్న కాగితపు మిల్లులకు సహాయం చేస్తూ కేంద్ర ప్రభుత్వం విపరీతాలైన వనరులను ఇచ్చిందని కేంద్ర ఆర్థిక స్టేట్ మంత్రి శ్రీ కె.సి. పంత్ నేడిక్కడ అన్నారు.

అఖిల భారత చిన్న తరహా కాగితపు మిల్లుల సంఘ ప్రథమ వార్షిక సర్వ సభ్య సమావేశంలో ఆయన ప్రసంగించారు.

వార్షిక ఉత్పత్తిలో మొదటి వెయ్యి టన్నులపై 75 శాతం ఎక్కువలో సుంకాల చెల్లింపుకు వసతులు కల్పించినట్టు ఆయన పేర్కొన్నారు.

కోడూరు ఉప ఎన్నిక

నలుగురు అభ్యర్థుల పోటీ

హైదరాబాద్, సెప్టెంబరు 22— కడప జిల్లా కోడూరు, అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో నలుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఎన్నిక వచ్చే నెల 13వ తేదీన జరుగుతుంది. శ్రీ జి. శ్రీరాములు (కాంగ్రెసు) శ్రీ ఎమ్. వెంకటసుబ్బయ్య (స్వతంత్ర) శ్రీఎమ్. వెంకటయ్య, శ్రీ వై. వెంకటయ్య (ఇండిపెండెంట్స్) పోటీచేస్తున్నారు.

హుగ్లీ నదిలో ఆరుగురి మునక

కలకత్తా, సెప్టెంబర్ 22 — సూర్య గ్రహణం సందర్భంగా హుగ్లీ నదిలో స్నానం చేస్తున్నవారిలో ఆరుగురువ్యక్తులు మునిగిపోయి వుంటారని భయపడుతున్నట్టు నే డిక్కడ పోలీసులు తెలియజేశారు.

వేలాదిమంది ప్రజలు, ఎక్కువ మంది స్త్రీలు గంగానదిలో నేడు వివిధ ప్రాంతాలలో స్నానాలు చేశారు.

బందరు బస్సు ప్రమాదం

క్షతగాత్రులకు సహాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, సెప్టెంబరు 22 — నిన్న జరిగిన నీటిబస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నిరుపేదలైన క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు కలెక్టరు ఆదేశాల మేరకు తహసీల్దారు శ్రీ కె. సీతారామయ్య ఆస్పత్రిలోవున్న పేదపేదలను కలుసుకొని వివరాలను పేకరించారు.

క్షత గాత్రులకు, వారి బంధువులకు నేటి ఉదయం లయన్స్, రోటరీ క్లబ్‌లవారు అల్పాహారం అందజేశారు. శ్రీ. చానరాల బ్రహ్మానందరావు ఫలాలను పంచిపెట్టారు.

విన్న గుర్తించని కవాన్ని వారి తరువారు గుర్తించి తరకటూరు గ్రామానికి చెందిన ఎస్.కె. నాంచారయ్యదని తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టరు ఫ్రెడ్ పత్రికలవారితో మాట్లాడుతూ క్షతగాత్రు లందరూ కోలుకుంటున్నారని, ప్రాణభయం ఏమీ లేదని చెబుతూ, ఈ సందర్భంగా సహాయ కార్యక్రమాలకు తోడ్పడిన శ్రీ నాయుడు నాగేశ్వరరావు సేవలను అభినందించారు. కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎస్. వెంకటస్వామి ప్రమాదం జరిగిన వెంటనే తన జీపుకారులో క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్చినందుకు వారిని కూడా అభినందించారు. ప్రమాదం కేసును భారత శిక్షాస్మృతి 304 ఎ సెక్షన్ క్రింద బందరు తాలూకా పోలీసులు నమోదు చేశారు.

ప్రత్తిపాడు వద్ద ప్రమాదం

ఒక వ్యక్తి మృతి

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 22— ఇక్కడికి సమీపంలోని ప్రత్తిపాడు గ్రామం వద్ద జరిగిన ప్రమాదంలో మద్దూరుకు చెందిన అంబట కృష్ణమూర్తి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి అనంతరం ఆస్పత్రిలో మరణించారు.

రోడ్డు రవాణా సంస్థ బస్సు తలుపు తెరచి వుంచి వస్తూవుండగా రోడ్డు మీద వెడుతున్న వ్యక్తికి తగిలి పడిపోయారు. డ్రైవర్ బస్ ఆపలేదు. స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ శ్రీహరిరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నూజివీడులో ట్యూబెక్టమి శిబిరం

సెప్టెంబరు 23 వరకు

నూజివీడు, సెప్టెంబరు 22—నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో 19 వ తేదీ నుంచి ట్యూబెక్టమీ శిబిరం నిర్వహింపబడుతున్నది.

ఆగస్టు 19 నుంచి సెప్టెంబరు 18 వరకు 417 ట్య

"అవినీతిని నిరోధించాలి"

తాడేపల్లిగూడెంలో ఫిలిం అభిమానుల సంఘాన్ని ప్రారంభిస్తూ మంత్రి సూచన

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 21— ఇక్కడ మొన్న ఫిలిం అభిమానుల సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ జనసంబంధ శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, అవినీతిని ప్రోత్సహించే వ్యక్తులను, సిల్మ్‌లను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

సభకు శ్రీ టి. సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

సాంఘిక కట్టుబాట్లను అతిగమించే దోరణులవల్ల ఆయన వ్యతిరేకత చూపుతూ నీతిబద్ధులు నరికట్టే ప్రయత్నాలు జరగాలని సూచించారు.

ప్రెస్ బిల్లును గురించి ప్రస్తావించి అవినీతి పెంపుదలను నిరుత్సాహపరచే ఉద్దేశం ప్రభుత్వానికి కలిగింది. ప్రజలకోసం ప్రచురితమయే ప్రతి అంశాన్ని ప్రెస్ బిల్లు చూస్తుందని మంత్రి చెప్పారు.

ప్రభుత్వం ఏ సంస్థకి అయినా ఆర్థిక సహాయం చేయజాలదని సాంకేతిక సహాయం మాత్రం చేస్తుందని ఆయన అన్నారు.

పట్టణం అభివృద్ధివరచాలని శ్రీ రేలంగి వెంకట్రామయ్య అన్నారు.

స్థానిక ఫిల్మ్ అభిమానుల సంఘం తరపున మంత్రి వెంకటేశ్వరస్వామి బంగారు విగ్రహాన్ని శ్రీ రేలంగి వెంకట్రామయ్యకు బహూకరించారు.

ఏకపాత్రాభినయం చేసిన ఒక తపాలా ఉద్యోగి శ్రీ కె. సాంబశివరావుకు సూతన వస్త్రాలు వెండి కప్పు బహూకరించారు.

ఎరువుల నిమిత్తం కృష్ణా జిల్లాకు ఆరు లక్షల ఋణం

ప్రభుత్వం విడుదల చేసినట్టు వ్యవసాయశాఖ అధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మచిలీపట్టణం, సెప్టెంబరు 23— ఎరువుల ప్రోత్సాహక పథకం క్రింద కృష్ణా జిల్లాలో ఋణాల క్రింద ఆరు లక్షల రూపాయలు విడుదల చేసినట్టు మరొక 1.5లక్షలు కేటాయింపుకు సిద్ధంగా వున్నట్టు ఇక్కడి వ్యవసాయశాఖ ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ శ్రీ టి. సత్యనారాయణ "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో చెప్పారు.

ఇటీవల వర్షాల మూలంగా నూజివీడు తాలూకాలో తప్ప మిగతా పెట్టప్రాంతాలలో చెడువులు నిండినట్టు ఆయనచెప్పారు.

జిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాలలో వివిధ యోగం నిమిత్తం అధికోత్పత్తి విత్తనాన్ని, మొక్కజొన్న వరి విత్తనాల వరపరాలను ప్రభుత్వం లక్ష రూపాయలు కేటాయించినట్టు ఆయన వెల్లడించారు.

ఒక రిగ్ సహాయంతో విస్సన్నపేట, మైలవరం, నూజివీడు ప్రాంతాలలో 150 గొట్టపు బావులు త్రవ్వినట్టు ఆయన చెప్పారు.

ఐ. ఆర్. ఎనిమిది రకం వరి విత్తనాలను జిల్లాలో ఖరీఫ్ పంట కాలంలో 15 వేల ఎకరాలలో వేశారని ఆయన అన్నారు.

తెగులు నిరోధక కార్యక్రమాలు జయప్రదంగా నిర్వహింపబడుతున్నాయని, చెరకు 28 వేల ఎకరాలలో పెంచబడిందనీ ఆయన చెప్పారు.

ఉచిత ఆరోగ్య పరీక్షా కేంద్రం

ఏలూరులో లయన్స్ క్లబ్బు నిర్వహణ

ఏలూరు, సెప్టెంబర్ 23—ఏలూరు లయన్స్‌క్లబ్బువారు నిర్వహిస్తున్న పేద ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్ష కేంద్రానికి క్లబ్బు డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ దామోదర్ పాయ్ ప్రారంభోత్సవంచేశారు.

ఈ కేంద్రాన్ని క్లబ్బువద్యులైన డాక్టర్లు పర్యవేక్షిస్తారు.

దీనిని పూర్తిగా వినియోగించుకోవలసిందిగా డాక్టర్ వి. ప్రభాకరావు ప్రజలకు వివరించారు.

క్లబ్బు ప్రాంతపు శ్రీ దామోదర పాయ్ మెచ్చుకొన్నారు. కేంద్రం ప్రతి ఆది, గురు వారాలలో పనిచేస్తుంది.

నాల్గవ ప్రణాళికపై కడపలో గోష్ఠి

కడప, సెప్టెంబరు 23— ఇటీవల ఇక్కడ నాలుగవ పంచవర్ష ప్రణాళిక గురించి గోష్ఠి నిర్వహించబడింది.

నాలుగవ పంచవర్ష ప్రణాళిక రూపొందించడంలో వివిధ విధానాలను, కార్యక్రమాలను ఏకీకృతం చేయాలని శ్రీ సి. ఆర్. కృష్ణ భగవాన్ అన్నారు.

అధికోత్పత్తికి ప్రాముఖ్యం ఇవ్వవలసి వుంటుందని జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. వెంకటేశ్వరరావు అభిప్రాయపడ్డారు.

కడప జిల్లా పరిషత్ సెక్రటరీ శ్రీ వెంకటపతిరాజు మాట్లాడుతూ నాలుగవ ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఎ. వి. నాయుడు తమ ప్రసంగంలో ప్రణాళికలను గురించి ప్రజలలో విశ్వాసాన్ని కలిగించాలని చెప్పారు.

కుటుంబ నియంత్రణకు ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యం వుండాలని జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీ స్టేన్లీ జోన్స్ అన్నారు.

జిల్లా పెన్షన్ జడ్జి శ్రీ వి. రామలింగం ప్రజల ప్రమాణాలను ప్రభుత్వం పెంచాలని చెప్పారు.

మైసూరులో దసరా ఉత్సవాలు

వైభవంగా జరపడానికి పెద్దఎత్తున ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మైసూరు, సెప్టెంబరు 23— ఇక్కడ దసరా ఉత్సవాలు 23 వ తేదీనుంచి అక్టోబరు మొదటివారం వరకు జరుగుతాయి.

ఈ సందర్భంగా అటల పోటీలు, కుస్తీ పోటీలు, సంగీత, వాద్య, నాటక ప్రదర్శనలు, బాల బాలికల యువకుల ఉత్సవాలు నిర్వహిస్తారు. బృందావన్ గార్డెన్స్, మహారాజభవనం అందంగా అలంకరిస్తారు.

ఈ కాలంలో ప్రతిరోజు సాయంత్రం 7.00 నుంచి 8.30 గంటలవరకు మైసూరు మహారాజ దర్బారు జరుపుతారు. అక్టోబరు ఒకటవ తేదీ మహారాజ ఊరేగింపు జరుగుతుంది.

లక్షలాది ప్రజలు ఉత్సవాలు చూడడానికి వస్తారని భావించబడుతున్నది. ఉత్సవ కాలంలో యాత్రికులకు భోజన పొట్లాలు వంచిపెడతారు.

అయిదు వారాలపాటు జరిగే దసరా ఎగ్జిబిషన్‌కు మైసూరు రాష్ట్ర గవర్నరు ప్రారంభోత్సవం చేస్తారు. ప్రత్యేక రైళ్లు బస్సులు నడుపుతారు. ఉత్సవాల సందర్భంలో నేరాలు జరగకుండా ప్రజలను కాపాడేందుకు పోలీసులు తగు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

మైసూరు వద్ద రైలులో దొంగతనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మైసూరు, సెప్టెంబర్ 23—ఇక్కడ రైలులో ఒక దొంగ, ప్రయాణికుని జేబుకొట్టి ఏడు వందలు కాజేశాడు.

బెంగుళూరు నుంచి మైసూరు వస్తున్న చాముండి ఎక్స్‌ప్రెస్‌ను "మాండ్యా" స్టేషన్ వద్ద బయలుదేరే సమయంలో ఎవరో వ్యక్తి గొలుసులాగి అపివేశారు. రైలు వేగం తగ్గగానే ఒక యువకుడు ప్రయాణికుని జేబు కొట్టి దూకి పారిపోయాడు. ప్రయాణికులు ఏమి జరిగిందో తెలుసుకొనే లోపలే అతడు అదృశ్యమయిపోయాడు. రైలు 40 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది.

గుడివాడలో ట్యూబెక్టమీ శిబిరం

వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ రాఘవేంద్రరావు సందర్శన

గుడివాడ, సెప్టెంబరు 23— ఇక్కడ నిర్వహించబడుతున్న ట్యూబెక్టమీ శిబిరాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్రీ రాఘవేంద్రరావు సందర్శించారు.

శిబిరం నిర్వహించబడుతున్న తీరువల్ల శ్రీరాఘవేంద్రరావు సంతృప్తి వ్యక్తపరచారు. మిక్కిలి శ్రమతీసుకుని శిబిరాన్ని ఆయ ప్రదంగా నిర్వహిస్తున్న డాక్టర్ మధుసూదనరావును డైరెక్టర్ ప్రశంసించారు.

సుమారు నెలరోజుల కాలంలో 400 శస్త్రచికిత్సలు జరిగినట్టు తెలుస్తున్నది.

గుడివాడ హోమియో కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం

గుడివాడ, సెప్టెంబర్ 23— డాక్టర్ గురురాజు హోమియోవైద్యకళాశాల విద్యార్థి సంఘానికి ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది.

సభకు శ్రీ మాగంటి బాబినీడు అధ్యక్షత వహించారు.

కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు ప్రారంభోపన్యాసం ఇస్తూ, తమ విద్యలో విద్యార్థులు పరిపూర్ణులు కావలెనని కోరారు.

అంతకుముందు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. కుటుంబరావు అతిథులకు స్వాగతం చెప్పారు.

కళాశాల నిర్వహణ బాధ్యతను అక్టోబరు ఒకటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్నందుకు శ్రీమాగంటి బాబినీడు హర్షం ప్రకటించారు.

ఏలూరులో ట్యూబెక్టమీ శిబిరం

25 వ తేది నిర్వహించడానికి నిర్ణయం

ఏలూరు, సెప్టెంబరు 23—జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో ఒక నెల రోజులపాటు ట్యూబెక్టమీ శిబిరం నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ నెల 25 వ తేదీన శిబిరానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారి ప్రారంభోత్సవం చేస్తారు.

శస్త్ర చికిత్స చేయించుకొనే రోగులకు రవాణా ఖర్చులు యిస్తారు. ఎనిమిదిరోజుల పాటు ఉచితంగా ఆహారం యిస్తారు.

ఎక్కువ మంది రోగులకు ఆపరేషన్‌కు వంపిన గ్రామానికి అయిదువేలు. తరువాత స్థానం పొందిన గ్రామానికి మూడు వేలు బహుమతిగా యిస్తారు.

కరవు నివారణకోసం తెలంగాణ జిల్లాలలో అధికార్ల కార్యక్రమాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 23— కరీంనగరం జిల్లా పరిషత్తు ఇటీవల సమావేశమై కరవు సహాయక చర్యలు సాగుతున్న తీరును సమీక్షించారు.

జిల్లాలోని ఆరు బ్లాకులలోను సాంద్రతర ప్రాంతీయ అభివృద్ధి పథకాలను అమలుపరచడంపై ప్రత్యేకంగా ఈ సమావేశంలో చర్చకొచ్చి బడింది.

మిగతా ఎనిమిది బ్లాకులకు మంజూరు లభించాలి.

ఆయకట్టు క్రింద సాగుబడి, గ్రామీణ విద్యుదీకరణ, అల్పనీటి పారుదల పనులు. మున్నగు వాటిలో సాధించిన అభివృద్ధి కూడా చర్చించబడింది.

రాజన్న, గుమ్లాపూర్, కొండపాలకల్ మద్దుల గ్రామస్థులు తమంత తామే విరాళాలను విద్యుదీకరణానికి ఇస్తామని ముందుకు వచ్చారు. ఈ పనులు ప్రారంభించబడినాయి.

కలెక్టరు వివరణ

కరీంనగరం, సెప్టెంబరు 23— కరీంనగరం జిల్లాలో కరవు పరిస్థితికి నివారణ చర్యగా 84 చవుక ధరల దుకాణాలు ఏర్పరచినట్టు కలెక్టరు శ్రీ ఎల్.,మాలకొండయ్య వలన తెలుస్తున్నది.

రెండు వేల టన్నుల బియ్యం, ఎనిమిది వందల టన్నుల మైదా చౌకధరల దుకాణాలకు సప్లయి చేయబడినట్టు ఆయన పేర్కొన్నారు

జిల్లాలోని వివిధ తాలూకాల సహాయక చర్యం పథకాలకుగాను రెండు కోట్ల ఇరవై వేల రూపాయలు అవసర మవుతాయని అంచనా వేయబడింది.

నల్లగొండ జిల్లా

నల్లగొండ, సెప్టెంబరు23—నల్లగొండ జిల్లాలో శాశ్వత కరవు నివారణకు గాను నాలుగుకోట్ల రూపాయలు కేటాయించవలసిందిగా జనసంబంధశాఖామంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతన సమావేశమైన కాంగ్రెసు కార్యకర్తలు ఇక్కడ తీర్మానించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. పురుషోత్తమరెడ్డి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. జిల్లాలోని పలువురు సమితి అధ్యక్షులు, కాంగ్రెసు కార్యకర్తలు సమావేశానికి హాజరైనారు. కరవు నివారణ పథకాలను కొన్ని రాజకీయ ఎత్తులు స్వప్రయోజనానికి ఉపయోగించుకొనడం తీవ్రంగా విమర్శిస్తూ సమావేశం తీర్మానించింది.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

మెహబూబ్‌నగరం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మహబూబ్‌నగరం, సెప్టెంబర్ 23— మహబూబ్‌నగరం జిల్లాలో దుర్భిక్ష పరిస్థితుల నివారణకు కావలసిన విధుల పరిమితి గురించి రివెన్యూబోర్డు రెండవ సభ్యులు శ్రీ రాజేశ్వరరావు ఇటీవల షాద్‌నగర్‌లో జిల్లా కలెక్టర్ ఇతర అధికార అనధికారి ప్రముఖులతో చర్చలు జరిపారు.

1969 జూన్ వరకు సహాయక చర్యలు తీసుకునేందుకు రెండు కోట్ల ఆరు లక్షలు కావలసి వస్తుందని తాత్కాలికంగా అంచనా వేయబడింది.

ఈ మొత్తంలో 98 లక్షల 13 వేలు అల్పనీటి పారుదలకు, 7 లక్షల 36 వేలు టూసార పరిరక్షణకు రిగ్గులకు వది లక్షలు, మంచినీటి వసతులకు లక్ష 53 వేలు, పశువుల మేతకు 2 లక్షల 40 వేలు. తక్కావీ ఋణాల క్రింద ఆరు లక్షలు. రోడ్లు భవనాల క్రింద 48 లక్షలు విడివిడిగా కేటాయించబడినాయి.

నల్లగొండ జిల్లా కరవు పరిస్థితుల గురించి చర్చించేందుకు ఇటీవలే రివిన్యూ బోర్డు మొదటి సభ్యులు శ్రీ వి. కె. రావు వర్యటించారు. జిల్లా అధికారుల సమావేశం జరిగింది. కరవు పరిస్థితిని ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ శ్రీ చంద్రమౌళిరెడ్డి వివరించారు.

వర్షాభావం దృష్ట్యా ముందు పశువుల మేతను సప్లయి చేయాలని ఇంతవరకు 583 చవుక ధరల దుకాణాలు తెరువబడ్డాయని కలెక్టర్ చెప్పారు.

కలెక్టర్ వివరణ

మహబూబ్‌నగరం, సెప్టెంబరు 23— మహబూబ్‌నగరం జిల్లాలో కరవు నివారణ చర్యల క్రింద రెండు రిగ్గులు, ఒక బుల్‌డోజరు, కంప్రెషర్లతో నాలుగు బోరింగ్ యూనిట్లు పనిచేయడం ప్రారంభిస్తాయని జిల్లాకలెక్టరు శ్రీ వి.కె భాస్ తెలియజేశారు.

ప్రభుత్వం సహాయక చర్యలక్రింద అయిదు లక్షలు మంజూరు చేసిందని వది లక్షల మేరకు అల్పనీటిపారుదల పథకాలను చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు.

వ్యవసాయ మంత్రిని జిల్లా కలెక్టరు ఇటీవల కలుసుకొని జిల్లాకు కావలసిన సహాయం, దుర్భిక్ష పరిస్థితులను తెలియజేశారు.

అవసరగత రైతులకు సహాయం చేసే ఉద్దేశ్యంతో జిల్లా అంతటికి ఒక ప్రణాళికను రూపొందించి సమర్పించవలసిందిగా ప్రభుత్వం జిల్లా అధికారులను కోరినట్టు తెలుస్తున్నది.

3 కోట్ల 23 లక్షలు వ్యయం కాగల ప్రణాళిక ఒకటి రూపొందించబడినట్టు తెలుస్తున్నది.

ఒంగోలు తాలూకాలో సహాయక చర్యలు

ముఖ్యమంత్రికి తాలూకా స్వతంత్ర పార్టీ, కిసాన్ సమ్మేళన్‌లచే మెమొరాండం

ఒంగోలు, సెప్టెంబరు 23—ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడకు వచ్చిన సందర్భంలో ఒంగోలు తాలూకా స్వతంత్ర పార్టీవారు, కిసాన్ సమ్మేళన్ కార్యకర్తలు కలసి ఆయనకు ఒక మెమొరాండం సమర్పించారు.

అనావృష్టి కారణంగా ఏర్పడిన దుర్భిక్ష స్థితిని నివారించేందుకు మూడు రిగ్గులు 50 బావర్ డ్రిల్లులు సప్లయి చేయాలని పొగాకు పండించే రైతులకు షెడ్యూల్ బ్యాంకులు ఋణాలు యిచ్చేటట్టు సిఫారసు చేయాలని, పనులేని వ్యవసాయ కూలీలకు పనులు చూపించాలని, నాగార్జునసాగర్ కాలవల త్రవ్వకం త్వరగా పూర్తి చేయించాలని, హరిజన వాడలలో చౌక దుకాణాలు తెరిచే ఏర్పాటు చేయించాలని, నాగార్జునసాగర్ ఆయకట్టుక్రింద అమ్మనబ్రోలు ఏర్కాలోని అన్ని గ్రామాలను చేర్చాలని మెమొరాండంలో కోరబడింది.

పోలీసు సూపరింటెండెంట్ వివరణ

నెల్లూరు, సెప్టెంబరు 23—"సకాలంలో వర్షాలు పడక పరిస్థితులు మెరుగుపడకపోతే ఈ ప్రాంతంలోని కరవు పరిస్థితులు నేరాల సంఖ్యను పెంచగలవని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. విజయరామారావు అభిప్రాయపడ్డారు.

ఇది అనుభవం వలన తెలుసుకున్న సంగతి అని ఆయన పేర్కొన్నారు.

కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలు కరవు ప్రాంతాలని, ఇక్కడ వున్న పరిస్థితుల వలన గత సంవత్సరంలో నేరాల సంఖ్య పెరుగుదల దృష్ట్యా ఈ నిర్ణయానికి రావడమైందని ఆయన వివరించారు.

నేరాలు, శాంతి భద్రతలపై కరవు పరిస్థితుల ప్రభావం ఎలా వుంటుందని ప్రశ్నించగా కరవు బాధితులను పెడదోవ పట్టించే వర్గాలవారు నేరాలను ప్రేరేపించ వచ్చని, ఏమైనా అటువంటి సంఘటనలు నివారించవచ్చునని ఆయన తెలియజేశారు.

అయితే జిల్లాలో ఏర్పడిన కరవు పరిస్థితుల వలన దొంగ తనాలు వంటి నేరాల సంఖ్య పెరిగిందని. ఈ పెరుగుదల కడచిన సంవత్సరంమీద 22 శాతం అధికంగా వున్నదనీ దొమ్మీలు, సంఘర్షణలు వంటి నేరాలుకూడా పెరిగాయని ఆయన అన్నారు.

కాని ఈ నేరాల పెరుగుదల గ్రామాలలోని వర్గవైషమ్యాలకే ఆయన ఆపాదించారు.

శ్రీ విజయ రామారావు ఇంకా ఇలా అన్నారు:

1967 లో హత్యలు తగ్గాయని, 1966 లో 31 కేసులు రాగా 67 లో 26 మాత్రమే నమోదు అయినాయని సూర్యుడు పేట తాలూకాలోని మంగళంపాడు గ్రామాలలో ఒక్క దొంగతనం జరిగిందని, నేరస్తులను అరెస్టుచేసి నగదు, 3222 నగదును పట్టుకున్నట్టు ఆయన చెప్పారు.

నెల్లూరులో బాల్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల కొత్త భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం, వేదికపై డాక్టర్ కె. ఎల్. రావునుకూడా చూడవచ్చు

వేటపాలెం సమితి దుర్భిక్ష స్థితి

ముఖ్యమంత్రికి సమితి అధ్యక్షునిచే మెమొరాండం సమర్పణ

ఒంగోలు, సెప్టెంబర్ 23— వేటపాలెం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ రొండా రామస్వామిరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక మెమొరాండం సమర్పించారు.

ఉప్పుగుండూరు, కనపర్తి, చినగంజాం వగైరా గ్రామాలలో దుర్భిక్ష పరిస్థితి తీవ్రంగా వున్నదని, సత్వర సహాయక చర్యలు అవసరమని ఆయన మెమొరాండంలో పేర్కొన్నారు.

సమితి గ్రామాలలో చౌక డిపోలు తెరవాలని, కనపర్తివంటి గ్రామాలలో బావులు త్రవ్వించాలని. రోడ్డు పనులు ప్రారంభించాలని. జాలర్లకు నైలాన్ నూలు సప్లయి చేయాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రికి చినగంజాం స్టేషన్‌వద్ద శ్రీ ఎల్. రామస్వామిరెడ్డి. అక్కలకోటయ్య. వడ్డి నాగేశ్వరరావు ప్రభృతులు స్వాగత మిచ్చారు.

వరంగల్‌లో "ఆకలియాత్ర"

వరంగల్లు, సెప్టెంబరు 23—చవుక ధరల దుకాణాలు మరికొన్ని తెరవవలసిందిగా కోరుతూ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన కొందరు మోన్న "ఆకలి యాత్ర" చేసి కలెక్టరు ఆఫీసుకు పోయి ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

ఇతర విషయాలతోబాటు బియ్యం ధరల పెరుగుదలను నిలువరించాలని, అక్రమ నిల్వదారుల నుంచి ఆహార ధాన్యాలను వెలికి తీయాలని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

బియ్యం ప్రొక్యూర్‌మెంట్ నిలిపివేయాలి

ముఖ్యమంత్రికి గుంటూరు జిల్లా బియ్యం మిల్లర్ల మెమొరాండం

తెనాలి, సెప్టెంబర్ 23—ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటన సందర్భంగా ఒంగోలు వచ్చిన సందర్భంలో గుంటూరు జిల్లా బియ్యం మిల్లర్ల అసోసియేషన్ వారు ఆయనను కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

ముఖ్యమంత్రిని కలుసుకున్న ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు రొంటా నారపరెడ్డి, కె. రోశయ్య, ఎస్. జి. కృష్ణారావు, చావా బుల్లెయ్య, కె. రాధాకృష్ణమూర్తి, టి. నాగభూషణరావు, తిలక్‌తో ప్రభృతులు వున్నారు.

దుర్భిక్ష పరిస్థితుల మూలంగా ఏర్పడిన నివత్కర పరిస్థితుల దృష్ట్యా మిల్లర్లనుంచి బియ్యం ప్రొక్యూర్‌మెంట్ నిలిపివేయవలసిందిగా మెమొరాండంలో కోరబడింది.

బియ్యం మిల్లులపై విజిలెన్స్ అధికారుల దాడులు

కాకినాడ, సెప్టెంబర్ 23— పౌరసరఫరాలశాఖ నేరపరిశోధక విభాగం పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ సి.హెచ్. సోమేశ్వరం నడకుదురు గ్రామంలో ఒక బియ్యం మిల్లును తనిఖీచేసి 40 వేల రూపాయల విలువగల 212 క్వింటాల్స్ బియ్యం, 369 క్వింటాల్స్ వడ్లు పట్టుకున్నారని తెలుస్తున్నది.

లైసెన్స్ నిబంధనల నతిక్రమించారన్న ఆరోపణపై భాగస్తుని అరెస్టు చేశారు. గొల్లపాలెం పోలీసు స్టేషనులో కేసు నమోదు చేశారు.

అదేరోజు కాకినాడలోని సత్యంగ్ కోపరేటివ్ స్టోర్స్‌పై దాడిచేసి 44 వేల రూపాయల విలువ గల 447 క్వింటాల్స్ బియ్యం పట్టుకున్నారు. లైసెన్స్ నిబంధనల నతిక్రమించాడన్న ఆరోపణపై వింధ్యతుని అరెస్టు చేశారు.

కాకినాడ రెండవ టౌను పోలీసు స్టేషనులో కేసు నమోదు చేశారు.

ఇద్దరు నిందితులను బెయిల్ మీద విడుదల చేశారు.

గుంటూరులో కొనసాగుతున్న రిక్షాలవారి సమ్మె

రాజీచర్చలు వైఫల్యం: పౌరుల ఇబ్బందులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 23—పట్టణంలో రిక్షా సమ్మెవలన ప్రజలు చాల ఇక్కట్లకు లోనవుతున్నారు. దూర ప్రాంతాలలో నివసిస్తున్న విద్యార్థినిలు స్కూళ్ళకు వెళ్ళడానికి చాల ఇబ్బందిపడుతున్నారు.

ఈ సమ్మె గత పదిహేనురోజుల నుంచి కొనసాగుతున్నది.

రిక్షా బండ అద్దెను తగ్గించవలెనని కోరుతూ సమ్మెను ప్రారంభించారు. రిక్షాలాగేవారికేలై నెన్నులను ఇవ్వవలెననికూడా వారు కోరుతున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు అనేక విధాల రాజీ ప్రయత్నాలు చేశారు కాని, సఫలం కాలేదు.

వల్లెటూళ్ళలో వున్న గుర్రపు బండ్లు వచ్చి కొంతవరకు ఇబ్బందిని అదుకుంటున్నాయి.

జిల్లాకలెక్టరు, ఆర్. టి. ఓ. తమ పలుకుబడిని ఉపయోగించి దాదాపు 80 మూడు చక్రాల పెంపోలను పట్టణంలో విరివిగా తిరిగేటట్టు ఏర్పాటు చేశారు. వీరు చాలవరకు తోడ్పడుతున్నారు.

సుమారు మూడు వేల రిక్షాలువున్న ఈ పట్టణంలో ప్రజలు ఇంకా చాలఇబ్బందులు లోనవుతున్నారు.

ఇవ్వల్సిన సమస్య పరిష్కారం అయ్యేటట్టు కనిపించడం లేదు.

ఏలూరులో కార్మికుని హత్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, సెప్టెంబరు 23— స్థానిక కృష్ణా జూట్ మిల్లులో పనిచేస్తున్న కార్మికుడు శ్రీ దొంతంశెట్టి వెంకన్న అనే బి. ఎస్. టి. యు. సి. సభ్యుని ఎవరో కొందరు 16 వ తేదీ సాయంత్రం హత్య చేసినట్టు తెలుస్తున్నది.

నలుగురు బిడ్డలతండ్రి శ్రీ దొంతంశెట్టి వెంకన్న పురణానికి మిల్లులోని కార్మికులందరు చాల విచారించారు.

దోషులను పట్టుకోవడానికి, మిల్లు పరిసరాలలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి పోలీసు అధికారులు గైకొంటున్న చర్యలపట్ల ఐ. ఎన్. టి. యు. సి. సంఘం కార్యదర్శి శ్రీ డి. ఎస్. ప్రకాశరావు తమ సంతృప్తిని వెల్లడించారు.

ఈ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. నాయకులకు పంపుతున్నామని శ్రీ ప్రకాశరావు తెలియచేశారు.

కొట్టుకున్న రైతులకు రేపల్లెలో శిక్షలు

రేపల్లె, సెప్టెంబరు 23— ఈ తాలూకాకు చెందిన ఓలేటిలో 1966 అక్టోబరు 21 వ తేదీన గ్రామస్థుల పార్టీ కక్షలవల్ల 14 మంది ఒక జట్టు, 21 మంది మరొక జట్టుగా ఏర్పడి గొడ్డళ్ళతో, కర్రలతో కొట్టుకొనగా రేపల్లె పోలీసువారు ఆ గ్రామస్థుల నుంచి 33 మందిపై పెట్టిన కేసులను విచారించి, అడిషనల్ మునిస్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి ఒక్కొక్కరికి నెల జైలు, రు. 50 మొదలు రు, 75 ల వరకు జరిమానాలు విధించారు.

ఆకాశవాణి

బుధవారం సెప్టెంబరు 25

విజయవాడ

357. మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, శుభోదయం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పిల్లలపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతపాఠం, 7 45 హిందీపాఠం 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం. 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు,6.15వార్తావ్యాఖ్యానం.6.45 వెలుగుబాట, 7.00 తెలుగులోవార్తలు. 7.15 పంటసీమలు, 7.45 సుబద్ధ సంగీత్ 8.00 సత్యానికి శిక్ష నాటిక, 8.30 చిత్రతరంగణి, 9.00ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణ మన,ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని 6.40ఆంగ్లంలోవార్తలు, 6.45 భక్తిరంజని. 7.00 తెలుగులో వార్తలు, 7.45 సంకీర్తనం, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలోవార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1 40 చిత్రసీమ 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు. 6.25 ముఖ్యప్రకటనలు విరామసంగీతం, 6.30 వ్యాపసాయిక విషయాలు. 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగుబాట, 7.30 చిత్రసీమ. 7.45ప్రసంగం పి.వి.రామచంద్రమూర్తి, 8.00సత్యానికి శిక్ష నాటిక, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.40 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 చిత్రపథేసే, 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంసంగీత్, సా॥ 8.30 సుగం సంగీత్, 8.45 జానపద గేయాలు 9.00 చిత్రపథేసే, 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.00 జనగణమ ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం,మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ. 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సంగీతామృతం, 7.30 పామాలై, 8.15 గాత్రం 8.45 చిత్రగానం, 10.30 మధుర గీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.30 వార్తాగోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 5.30 సంగీతపాఠం, 6.00 విరామ సంగీతం. 6.15 కార్యక్రమ వివరణ, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 నాటిక 8.30 ఇతిహాసాలు. 9.00 ఆంగ్లంలో వ

అమ్మాయి : ఏయ్ మిష్టర్ ! ఏమిటా మాటలు? పోలీసుల్ని పిలవాలా?
అబ్బాయి : బాబోయ్ ! మిమ్మల్ని కాదండీ ! 'నేనంటే నేనే' సిని మాలో పాట పాడుకుంటున్నా !

నేనంటే నేనే
అందరికీ నచ్చిన చిత్రం !
రాజశ్రీ రిలీజ్

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబర్ 23—

వెండి 1 కిలోగ్రామ్	808.00
10 గ్రాములు	6.15

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	380.00
పాలకొల్లులో	370.00
అమలాపురంలో	340.00

ధాన్యం (కొత్తవి)

అక్కుబ్లి	52.00
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్కుబ్లి	108.00
నెంబర్లు	120.00

అపరాలు

కందులు	120.00
మినుములు	135.00
పెసలు	112.00
శనగలు	105.00
నేరుళనగ నూనె	384.00

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ 23— (ఓపెనింగ్)

వేరుశనగపప్పు	154.00
వేరుశనగ నూనె	380.00
వేరుశనగ పిండి	40.50
ఆముదం నూనె	300.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 23—

శ్రీ కె. జయప్రకాష్ రావ్ అండ్ కంపెనీ వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్ : నెం. (43989)

(రరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	100.00	110.00
పచ్చి జొన్నలు	78.00	90.00
పచ్చి జొన్నలు	90.00	93.00
పసుపు	440.00	445.00
కందులు	128.00	130.00
చిన్న కందులు	120.00	125.00
ఎర్ర కందులు	120.00	125.00
పెసలు	112.00	115.00
మినుములు	128.0	130.00
శనగలు	95.00	100.00
ఉలవలు (నల్లని)	98.50	100.00
బెల్లం	150.00	180.00
తెల్లదులు	—	—
మొక్క జొన్నలు	65.00	69.00
మిరపకాయలు	175.00	230.00
చింతపండు	130.00	215.00
ఉల్లిగడ్డలు	54.00	58.00
గోధుమలు (పర్మిటి)	130.00	135.00
పక్క గోధుమలు	—	—
కుసుమలు	91.00	98.00
నువ్వులు	170.00	200.00
ఇలాతిపలుకులు (పెద్దవి)	205.00	—
ఆముదాలు	110.00	112.00
వ్రత్తి గింజలు	6500	180.00
పెద్ద కందిపప్పు	175.00	178.00
చిన్న కందిపప్పు	155.00	168.00
మినపప్పు	170.00	175.00
పెసరపప్పు	155.00	158.00
శనగపప్పు	118.00	120.00
నిరిశనగ పప్పు	140.00	165.00
ధనియాలు	115.00	140.00

నెల్లూరులో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించిన సందర్భంలో స్వాగత మిస్తున్న విగ్రహ ప్రతిష్ఠాపన సంఘం కన్వీనర్ శ్రీ దొడ్ల శేషారెడ్డి

సమ్మె రోజున ఢిల్లీలో అరెస్టయిన మొత్తం ఉద్యోగుల విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23—

గురువారం నాడు సమ్మె సందర్భంగా అరెస్టు చేసిన మొత్తం 2400 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులను గత అర్ధరాత్రి ఢిల్లీలోని తిహార్ జైలు నుంచి బెయిల్‌పై విడుదల చేశారు.

జైలు లోపల 13 మంది మేజిస్ట్రేట్లు ప్రాథమిక విచారణ జరిపారు. బెయిల్ దరఖాస్తులను పరిశీలించి ప్రతి ఉద్యోగిని వంద రూపాయల వ్యక్తిగత బాండుపై విడుదల చేశారు.

ఒకరి కొకరు హామీ నుండడానికి ఉద్యోగులకు అనుమతి నిచ్చారు.

ఉద్యోగుల తరపున హాజరైన న్యాయవాదుల బృందానికి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నాయకత్వం వహించారు.

ఇంద్రప్రస్థ భవన్‌లో సంఘటనలు : శ్రీ చావన్‌తో మంత్రి జగన్నాథరావు చర్చలు

వర్క్స్ మంత్రి శ్రీ జగన్నాథరావు నిన్న హోం మంత్రి శ్రీ చావన్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

ఇంద్రప్రస్థ భవన్‌లో గురువారంనాడు ఉద్యోగులపై పోలీసులు లాఠీ చార్జి చేయడం, అందుకు నిరసనగా అప్పటి నుంచి సి. పి. డబ్ల్యు. డి. ఉద్యోగులు ఆఫీసుకు హాజరుకాకపోవడంవల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి శ్రీ చావన్‌తో మంత్రి శ్రీ జగన్నాథరావు చర్చించినట్టు తెలుస్తున్నది.

శ్రీ జగన్నాథరావు వెంట ఉపమంత్రి శ్రీ ఇక్బల్‌సింగ్ కూడా వున్నారు.

పోలీసుల అత్యాచారాలవిషయమై న్యాయవిచారణ: ఢిల్లీ జనసంఘం విజ్ఞప్తి

గురువారంనాడు సమ్మె సందర్భంగా పోలీసులు ఇంద్రప్రస్థ భవన్‌లో ప్రవేశించి ఉద్యోగులపై లాఠీచార్జి జరిపిన సంఘటన విషయమై ఒక సుప్రీంకోర్టు జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని ఢిల్లీ జనసంఘం నిన్న గట్టిగా కోరింది.

ఈ విచారణ పూర్తి అయ్యేవరకు అత్యాచారాలకు బాధ్యులైన పోలీసు ఆఫీసర్లను సస్పెన్షన్‌లో వుంచాలని నిన్న ఇక్కడ జరిగిన న్యూఢిల్లీ జిల్లాపార్టీ వార్షిక సభలో జనసంఘం విజ్ఞప్తిచేసింది.

శ్రీ చావన్ నివాసం ఎదుట జనసంఘం కార్యకర్తల "ధరణ"

ఇంద్రప్రస్థ భవన్‌లో సంఘటనలపై న్యాయవిచారణ జరిపించాలని కోరుతూ జనసంఘం కార్యకర్తల రెండవ బృందం పార్లమెంటు సభ్యుడు శ్రీ హరదయాళ్ దేవ్‌గుణ నాయకత్వంలో నిన్న హోం మంత్రి చావన్ నివాసం వెలుపల తమ 'ధరణ'ను కొనసాగించారు.

మొదటి బృందానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ బలరాజ్ మధోక్ నాయకత్వం వహించారు.

నిన్న సాయంత్రం 'ధరణ' జరుగుతున్న ప్రదేశానికి ఆచార్య కృపలానీ వచ్చి, జనసంఘం కార్యకర్తలను అభినందించారు.

తరువాత శ్రీ కృపలానీ హోం మంత్రి శ్రీ చావన్‌ను కలుసుకొని ఇంద్రప్రస్థభవన్ సంఘంపై న్యాయవిచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

28 వ తేదీన ఢిల్లీలో సానుభూతి సభ

కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఉద్యమానికి మద్దతును వ్యక్తంచేసే నిమిత్తం 28వ తేదీన సానుభూతి సభ జరపాలని నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధులు, ట్రేడ్ యూనియన్ సంఘాల ప్రతినిధులు నిర్ణయించారు.

ఇంద్రప్రస్థ భవన్‌లో జరిగిన "సంఘటనల"ను గురించి దర్యాప్తు కమిషన్ చట్టం క్రింద సుప్రీంకోర్టు జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని కోరాలని రాజకీయ పక్షాల ప్రతినిధులు నిర్ణయించారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీ, జనసంఘం, ఉత్కల కమ్యూనిస్టు పార్టీ, ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, భారతీయ మజ్దూర్ సంఘం ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఇంద్రప్రస్థ భవన్‌లో సంఘటనలపై దర్యాప్తుకు కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

ఇంద్రప్రస్థ భవన్‌లో పోలీసులు అత్యాచారాలపై న్యాయవిచారణ జరపాలన్న ఉద్యమాన్ని స్థానిక కమ్యూనిస్టు పార్టీ ఢిల్లీ యూనివర్శిటీ టీచర్లు సమర్థించడంతో, న్యాయవిచారణ జరిపించాలన్న ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చింది.

సి. పి. డబ్ల్యు. డి. ఆఫీసులలో ఉద్యోగులపై పోలీసులు పైశాచికంగా వ్యవహరించిన విషయమై న్యాయవిచారణ జరిపించడానికి జోక్యం మంత్రి అంగీకరించక పోయిన పక్షంలో, 144 సెక్షన్‌ను ధిక్కరించి సత్యాగ్రహం నిర్వహించగలమని ఢిల్లీ కమ్యూనిస్టు పార్టీ నిన్న సాయంత్రం ప్రకటించింది.

ఢిల్లీ టీచర్ల విజ్ఞప్తి

ఇంద్రప్రస్థ భవన్‌లో పోలీసుల అత్యాచారాలపై న్యాయ విచారణ వెంటనే జరిపించాలని ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన 60 మంది టీచర్లు నిన్న ఒక సంయుక్త ప్రకటనలో కోరారు.

ప్రభుత్వ వైఖరిపట్ల పి. ఎస్. పి. విమర్శ

కొన్ని కేంద్ర ప్రభుత్వోద్యోగుల యూనియన్‌లకు గుర్తింపు ఉపసంహరించుకొనాలని ప్రభుత్వం గైకొన్న నిర్ణయం పట్ల ప్రజా సోషలిస్టు పార్టీ "రివ్యు వ్యతిరేకతను" తెలియజేసింది.

"అట్టిచర్య ప్రజాస్వామ్యానికే విఘాతం" అని నిన్న ఒక ప్రకటనలో పి. ఎస్. పి. సంయుక్త కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ హెచ్చరించారు.

అస్సాం కాల్పులలో మృతులసంఖ్య పెరుగుదల

గౌహతి, సెప్టెంబర్ 23— అస్సాంలో గత గురువారంనాడు సమ్మె చేస్తున్న రైల్వే ఉద్యోగులపై పోలీసులు జరిపిన కాల్పులలో గాయపడినవారిలో ఒక రైల్వే ఉద్యోగి నిన్న ఉదయం ఆసుపత్రిలో మరణించడంతో, పోలీసుల కాల్పులలో మృతుల సంఖ్య రెండుకు పెరిగింది.

తుపాకీ గుండ్లవల్ల తలకు తీవ్రంగా గాయాలు తగిలినందున ఉద్యోగి మరణించినట్టు ఆసుపత్రి అధికారులు తెలియజేశారు.

బొంగైగాన్‌వద్ద పోలీసులు జరిపిన కాల్పులలో ఆరుగురు రైల్వే ఉద్యోగులు గాయపడ్డారు

మరియానివద్ద పోలీసుల కాల్పులలో ఒక రైల్వే ఉద్యోగి మరణించాడు.

సెప్టెంబరు 19 సమ్మె మరిన్ని పోరాటాలకు నాంది ప్రస్తావన

హైదరాబాద్ సభలో సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యక్షుని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23— ఈ నెల 19 న జరిగిన సమ్మె "మరిన్ని పెద్ద పోరాటాలకు" నాంది ప్రస్తావనేనని, అది విజయవంతం అవుతాయని సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి అన్నారు.

నిన్న ఉదయం ఆయన ఇక్కడ ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో జరిగిన పెద్ద సభలో మాట్లాడుతూ అలా అన్నారు.

లాంఛనప్రాయ సమ్మె నాయకులు అవసరాల ప్రాతిపదికపై వేతనాలు కావాలన్న అభ్యర్థనతోసహా అన్నిటిని సాధించగలరని ఆశను పెంచారన్నారు.

ఉద్యోగులపై ప్రభుత్వం చేసిన అణచివేత చర్యలను శ్రీ సత్యనారాయణరెడ్డి ఖండించారు. కాల్పులకు గురియైన ఉద్యోగులకు ఆయన శ్రద్ధాంజలి ఘటించారు.

నిరవధిక సమ్మెతోసహా భవిష్యత్కార్యక్రమాలను రూపొందించడానికి, కేంద్ర ఉద్యోగుల మహాసభను ఒక దానిని ఏర్పరచవలసిందిగా సెప్టెంబరు 25 వ తేదీన సమావేశం కానున్న కేంద్ర సంయుక్త కార్యాచరణ సమితికి కార్యచరణ సంఘం సిఫారసు చేసింది.

డిసెంబర్ 1968 బిగ్ బిట్స్ బంగారు గాజులు బ్రిజ్ స్కీము
బహుమతులు :
26-9-68 విజయవాడలో డ్రా



శ్రీరాఘవరామం

విజయవాడ క్రికెట్ లీగ్‌లో పటేల్ క్లబ్‌కు ఆధిక్యత

—ఆరు వికెట్లతో నెస్సెస్‌పై విజయం

విజయవాడ, సెప్టెంబర్ 23—

లయోలా కాలేజి గ్రౌండ్సులో నిన్న జరిగిన మ్యాచ్‌లో నెస్సెస్ క్రికెట్ అసోసియేషన్‌పై ఆరు వికెట్లతో విజయం సాధించినందున పటేల్ క్రికెట్ క్లబ్బు విజయవాడ క్రికెట్ లీగ్ టేబుల్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నది.

టాస్‌ను గెలుచుకున్న నెస్సెస్ క్లబ్ ఆటకు ప్రారంభంలోనే రెండు వరుసగా నాలుగు వికెట్లను కోల్పోయింది. అయితే దాబురావు (33), రమణమోహన్ (11) బి అరవ వికెట్‌కు తమ జట్టుకు 35 పరుగులు స్కోరును సాధించి పెట్టారు.

మరొక మ్యాచ్‌లో స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా జట్టు 89 పరుగులతో రైజింగ్ కాల్ట్స్ క్రికెట్ క్లబ్‌పై విజయం సాధించింది. హెచ్. శర్మ, ఆనందరావుల ప్రతిభ స్టేట్ బ్యాంకి జట్టు విజయానికి మూలకారణం.

స్కోరు వివరాలు

పటేల్ క్రికెట్ క్లబ్ : నాలుగు వికెట్లకు 68 పరుగులు (అరుణ్‌కుమార్ 24, రామకృష్ణ 15 నాటౌట్, రామస్వామి మూడు వికెట్లకు 23).

నెస్సెస్ క్రికెట్ అసోసియేషన్ 67 పరుగులు (దాబూరావు 33, ఎం. వెంకటేశ్వరరావు నాలుగు వికెట్లకు ఆరు, ఎస్. వెంకటరావు నాలుగు వికెట్లకు 15).

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా 122 (హెచ్. శర్మ 48 నాటౌట్, రాజు నాలుగు వికెట్లకు 22).

రైజింగ్ కాల్ట్స్ క్రికెట్‌క్లబ్ : 33 (ఆనందరావు అయిదు వికెట్లకు ఎనిమిది, శర్మ మూడు వికెట్లకు ఏడు).

విజయవాడలో వాలీబాల్‌పోటీలు

విజయవాడ, సెప్టెంబర్ 23— స్థానిక యు. పి. ఎస్. ఆర్. ఎమ్. వాలీబాల్ క్లబ్ కె. భావనారాయణ కాలేజీ టీముల మధ్య మొన్న జరిగిన వాలీబాల్ పోటీలో యు. పి. ఎస్. ఆర్: ఎమ్. క్లబ్బు భావనారాయణ కాలేజీ టీమును వరుస గేములలో ఓడించింది. స్కోరు: 15.3, 15.6.

జయశీలం ట్రోఫీ సౌత్ సెంట్రల్ రైల్వే జట్టు కైవసం

హైదరాబాద్, సెప్టెంబర్ 23—వై. ఎమ్.సి.ఏ. హైదరాబాద్‌శాఖ మొన్న పాయంత్రం నిర్వహించిన తొమ్మిదవ వార్షిక ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో నిన్న సౌత్ సెంట్రల్ రైల్వే జట్టు గెలుపొంది, జయశీలం మెమోరియల్ బాస్కెట్ బాల్ ట్రోఫీని కైవసం చేసుకున్నది.

సౌత్ సెంట్రల్ రైల్వేజట్టు 39.38 స్కోరులో ఫైనల్స్‌లో సికిందరాబాదు వై. ఎం. సి. ఏ.ను ఓడించింది.

వై. ఎమ్. సి. ఏ. హైదరాబాద్ జూనియర్స్ రెండవ వార్షిక టోర్నమెంట్ ఫైనల్‌లో 40.38 స్కోరుతో వెస్లీ హైస్కూల్‌ను ఓడించి ఎం. డి. ధర్మరాజ్ మెమోరియల్ ట్రోఫీని కైవసం చేసుకొన్నారు.

బహుమతుల ప్రదానోత్సవానికి సౌత్ సెంట్రల్ రైల్వే కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ శ్రీ ఎం. సుందరేశన్ అధ్యక్షత వహించారు. శ్రీమతి సుందరేశన్ బహుమతి ప్రదానం గావించారు.

వై. ఎమ్. సి. ఏ. టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 23— ప్రథమ అఖిలభారత ఎ. వి. రామన్ మెమోరియల్ ట్రోఫీ ఇంటర్ వై. ఎమ్. సి. ఏ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ అక్టోబర్ మూడవ తేదీ నుంచి అయిదవ తేదీ వరకు జరుగుతాయి.

విదేశరాష్ట్రాలకు చెందిన 15 వై. ఎమ్. సి. ఏ. లు ఈ ఛాంపియన్‌షిప్స్‌లో పాల్గొననున్నట్టు వై. ఎం. సి. ఏ. ఫిజికల్ ఎడ్యుకేషన్ కమిటీ చైర్మన్ శ్రీ ప్రతాప్ సింగ్ తెలియజేశారు.

ఎ. సి. సి. స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యాన ఫుట్‌బాల్ పోటీలు

మంచిర్యాల, సెప్టెంబరు 23—మంచిర్యాలలోని అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ స్పోర్ట్స్ క్లబ్ అక్టోబరు 27వ తేదీ నుంచి ఫుట్‌బాల్ టోర్నమెంటును నిర్వహిస్తుంది ఆదిలాబాద్ జిల్లాలోని టీములు ఈ టోర్నమెంటులో పాల్గొన్నవి.

ఎంట్రీలను అక్టోబరు 12వ తేదీలోగా క్లబ్ సెక్రటరీకి పంపాలి.

డేవిస్ కప్ టెన్నిస్ ఫైనల్స్‌లో ఇండియా విజయం

టోక్యో, సెప్టెంబర్ 23— నేడిక్కడ జరిగిన తూర్పు మండలం డేవిస్ కప్ టెన్నిస్ ఫైనల్స్‌లో జపాన్ పూర్తిగా పరాజయం పొందకుండా జపాన్ ఆటగాడు కోజీ వతనాబా పోరాడిందగలిగారు. 8.6, 6.1, 6.2 స్కోరుతో కోజీ వతనాబా ఇండియన్ చాంపియన్ ప్రేమ్‌జిత్‌లాల్‌ను రిపర్డ్ సింగిల్స్ ఓడించాడు.

అయితే ఇండియా ఆటగాడు రామనాథన్ కృష్ణన్ జపాన్ ఆటగాడు కిషిన్‌బియనాగీని ఓడించడంతో, ఇండియా ఈ సీరీస్‌లో 4.1 స్కోరుతో విజయం పొందింది.

మచిలీపట్టణం డివిజన్ జీవితభీమా ఏజెంట్ల సమావేశం

మచిలీపట్నం, సెప్టెంబరు 23—మచిలీపట్నం డివిజన్ జీవితభీమా సంస్థ ఏజెంట్ల సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. తమ కమీషన్ బిల్లులను ప్రతి నెల మొదటి వారంలో సరిచ్చేరించాలనియాజమాన్యాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

ఈ విషయమై బొంబాయిలోని చైర్మన్, మేనేజింగు డైరెక్టర్లకు టెలిగ్రాములు పంపించారు.

పొన్నూరు సమీపాన లారీ స్వైరవిహారం

రెండు బళ్లను తునాతునకలు చేసి బాలుని, ఎద్దును, దున్నను చంపిన వైనం

విజయవాడ, సెప్టెంబరు 23—గుంటూరు జిల్లా పొన్నూరుకు రెండు మైళ్ళ దూరంలో, గుంటూరు నుంచి పొన్నూరు వెడుతున్న లారీ ఆదివారం తెల్లవారు జామున సుమారు 4.30 గంటల సమయాన రెండు బళ్లను ఢీకొని, ప్రక్కన వున్న పూరింటిలోకి దూసుకు పోయిన ఉదంతం తెలియవచ్చినది.

బండ్లలో ఒకటి తోడెద్దుల బండి, మరొకటి దున్నపోతుల జత బండి. బళ్ళు రెండు తునాతునక లయ్యాయని ఒక ఎద్దు ఒక దున్న మరణించాయని, మరొక దున్న, ఎద్దు గాయపడినాయని తెలియవచ్చినది.

బండ్లను తోలుతున్న ఇరువురికి గాయాలు తగలగా వారిని ఆసుపత్రిలో చేర్చారు.

లారీ పూరి గుడిసెలో నిద్రిస్తున్నవారి పైగా పోగా. ఒక బాలుడు అక్కడి కక్కడే దుర్మరణం పాలయాడు. ఒక స్త్రీ తుంటె విరిగిపోయినది. ఆమెను గుంటూరు ఆసుపత్రిలో చేర్చారు.

పొన్నూరు ప్రాంతంలో ఇంతటి ఘోరమైన లారీ ప్రమాదం ఇంతకుముందెన్నడు జరగలేదు.

లారీ డ్రయివరు పరారయినట్టు తెలుస్తున్నది.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.